నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
సోమవారం ఏప్రిల్ 7, 2025

ఇరు గ్రామాల్లో నీటి సమస్యకు పరిష్కారం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని జమాల్‌పురం-టి.సోమారం గ్రామాల్లో వాటర్ ట్యాంక్ ప్రధాన గేట్‌వాల్ చెడపోవడంతో గత నాలుగు రోజుల ఇరు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులతో మాట్లాడగా,స్థానిక పాలనా వ్యవస్థ లేకపోవడం, ముందుగానే డబ్బులు రిలీజ్ అయ్యే అవకాశం లేదని చెప్పడంతో, తనకు అధికారం లేకున్నా, తన ఆర్థిక పరిస్థితి సహకరించక పోయినా, ప్రజల నీటి కష్టాలు తొలగించాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ జమాల్ పురం అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్ ప్రధాన గేట్‌వాల్ తన సొంత ఖర్చుతో మరమ్మతులు చేపట్టారు. మళ్లీ అది మరుసటి రోజే మళ్లీ చెడిపోగా నిరాశ చెందక ప్రజల ఇబ్బందులు తీరక పోవడంతో ఎట్లాగూ పట్టు విడవకుండా ఇరు గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడి, కొత్త గేట్‌వాల్ తెప్పించి, ఇరు గ్రామ పంచాయతీల సిబ్బంది సహకారంతో, దానిని బిగించి నాలుగు రోజులుగా ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగించారు. జున్ను కనకయ్యయాదవ్ తన స్వంత వ్యయంతో పాటు పని నాలుగు రోజులు మానుకుని గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి పని చేసి, తమ నీటి కష్టాలు తీర్చినందుకు గ్రామ ప్రజలు మనస్పూర్తిగా కనకయ్య యాదవ్‌ను ఇరు గ్రామాల ప్రజలు అభినందించారు.

శ్రవణ్ శాస్త్రికి గుండ్రపల్లిలో పౌర సత్కారం

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండకు చెందిన ప్రముఖ వేద జ్యోతిష వాస్తు పండితులు బూరుగుపల్లి శ్రవణశాస్త్రిని మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో ఆదివారం పౌర సన్మానం స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు సంయుక్తంగా సన్మానించారు. విశ్వావసు నామ సంవత్సర ఉగాది పురస్కార గ్రహీత, ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డి, జ్యోతిష వాస్తు బ్రహ్మ బూరుగుపల్లి శ్రావన్ శాస్త్రిని సన్మానించడం కమిటీ సభ్యులు బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో వేద జ్యోతిష వాస్తు రంగాలలో ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు గోపాలకష్ణమూర్తి, వేద పండితులు నిఖిల్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ కనపర్తి రమేష్, కోశాధికారి తాటిపర్తి అంజన్ రెడ్డి, వల్లెం కిషన్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్ల శివకుమార్, బొల్ల చంద్రమౌళి, దొంగల వేణు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి నాగేంద్రమ్మ, కాసు మల్లికర్జున్ రెడ్డి, మనుబోతుల రమణ రెడ్డి, దామచర్ల సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.



బీటీ రణదీవే ఆశయాలను కొనసాగించాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాగర్, రామస్వామి

నవతెలంగాణ-కాశిబుగ్గ

సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బాలచంద్ర త్రయంబక రణదీవే ఆశయాలను కొనసాగించాలని ఆ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాలోతు సాగర్, ముక్కెర రామస్వామిలు పిలుపునిచ్చారు. ఆదివారం బీటీ రణదీవే 35వ వర్ధంతి వేడుకలను సిఐటియు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉర్సుగుట్ట కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటియు వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాలోతు సాగర్, ముక్కెర రామస్వామి లు రణదీవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రణదీవే చిన్ననాటి నుండి చదువుతో పాటు రాజకీయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ స్నేహితులకు వివరించేవాడని అన్నారు. మొదట టెక్స్టైల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనంతరం రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించాడని అన్నారు. 1928లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు అయిన రణదీవే ఏఐటీయూసీ నాయకునిగా 1969 వరకు క్రియాశీలక పాత్ర పోషించాడన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిననంతరం ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో 1964లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ విడిపోయిన అనంతరం రణదీవే సిపిఎం పార్టీలో ఉంటూ కార్మికుల సమస్యలపై చురుకుగా పనిచేశారని అన్నారు. 1970లో ఐక్యత పోరాటం అనే నినాదంతో ఏర్పడిన సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) కు మొదటి అధ్యక్షునిగా పనిచేశారని అన్నారు. జౌళి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న కార్మిక ఉద్యమ నాయకురాలు విమలాను వివాహం చేసుకున్న రణదీవే 1979లో శ్రామిక మహిళా మహాసభలు నిర్వహించారని, శ్రామిక మహిళల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తూ, మహిళలు ఉద్యమాల్లోకి రావాలని ప్రోత్సహించాడని అన్నారు. కులం మతం వ్యక్తిగతంగా ఉండాలి కానీ కులతత్వం మతతత్వం ఉండరాదని కులం మతం లింగం స్త్రీ పురుష తేడాలతో విడిపోతే కార్మికులు నష్టపోతారని కార్మిక వర్గానికి నష్టాలు రాకుండా ఉండేందుకు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారని అన్నారు. కార్మిక వర్గాన్ని ఒక వర్గంగా ఐక్యం చేయడమే కామ్రేడ్ రణదీవేకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పెంటయ్య, ఎండి మన్సూర్, యాకయ్య, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు గ్రామానికి చెందిన తక్కళ్లపల్లి భాస్కర్‌రావు తల్లి తక్కళ్లపల్లి సుభద్రదేవి ఇటీవల మరణించగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదివారం వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు పట్టాపురం ఏకాంతం, బొట్ల మధు, గంధం బాలరాజు, నరేందర్ వర్మ రంగు కుమార్, వక్కల రాజుయాదవ్, తొర్రి లక్ష్మణ్ యాదవ్, చీమల భిక్షపతి, దేవేందర్, భాస్కర్ పాల్గొన్నారు.

వరంగల్ 2 డిపో ప్రైవేటుపరమేనా..?

115 ఆర్టీసి బస్సులను ఇతర డిపోలకు తరలింపు

డ్రైవర్లు, మెకానిక్‌లు సైతం..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసిని ప్రైవేటుపరం చేయమని ప్రకటనలు చేసినా, ఆచరణలో ప్రైవేటు దిశగా విధాన నిర్ణయాలు తీసుకోవడంతో డిపోలవారీగా ప్రైవేటుపరం చేస్తున్న పరిస్థితి గోచరిస్తుంది. ఎలక్ట్రిక్ బస్సులను నడపడం లాభదాయకమని, పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టింది. అటు కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసి సంస్థలకు ఇవ్వకుండా భారీ సబ్సిడీలను ప్రైవేటు కంపెనీలకు ఇచ్చి ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహిస్తూ మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలైనా ఆర్టీసిని నిర్వీర్యం చేస్తుంది. ఇదిలావుంటే రాష్ట్ర ప్రభుత్వం సైతం డిపోలను ఎలక్ట్రిక్ బస్సులకు కేటాయించి డిపోలవారీగా ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగిస్తుండడంతో ఆర్టీసి కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ ఆర్టీసి రీజియన్‌లో వరంగల్ 2 డిపోలో తొలుత 90 ఎలక్ట్రిక్ బస్సులుండగా, తాజాగా మరో 40 బస్సులను రంగంలోకి దించారు. దీంతో 130 ఎలక్ట్రిక్ బస్సులను వరంగల్ 2 డిపో నుండి మెయింటెయిన్ చేస్తున్నారు. దీంతో ఈ డిపోకు చెందిన 115 బస్సులను ఇతర డిపోలకు కేటాయించడం, 150 మంది ఆర్టీసి డ్రైవర్లను, 30 మంది మెకానిక్‌లను ఇతర డిపోలకు కేటాయించడం గమనార్హం. జెబిఎం కంపెనీ వరంగల్ 2 డిపోను సబ్ కాంట్రాక్టు ఇవ్వడంతో ఈ డిపోలోని సౌకర్యాలన్నింటినీ ప్రైవేటు వ్యక్తులు వినియోగించుకుంటున్నారు.

వరంగల్ 2 డిపో ప్రైవేటుపరం..

ఆర్టీసిలో ప్రైవేటీకరణకు రాష్ట్ర ప్రభుత్వం తెరలేపింది. ఎలక్ట్రికల్ బస్సులను నడిపించే పేరిట ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్ 2 డిపో యావత్తు ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించేసింది. వరంగల్ 2 డిపోలో వున్న 115 ఆర్టీసి బస్సులను నర్సంపేట, పరకాల, హన్మకొండ, వరంగల్ 1 డిపోలకు కేటాయించింది. తొలుత వరంగల్ 2 డిపోకు 90 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించిన ప్రభుత్వం, తాజాగా మరో 40 బస్సులను కేటాయించింది. దీంతో మొత్తం 130 ఎలక్ట్రిక్ బస్సులు వరంగల్ 2 డిపోకు చేరాయి. దీంతో ఆర్టీసికి చెందిన బస్సులన్నింటినీ ఇతర డిపోలకు తరలించడం ఆందోళనకరంగా మారింది.



150 మంది డ్రైవర్లు, 30 మంది మెకానికల్‌ల తరలింపు

వరంగల్ 2 డిపోకు చెందిన 100 మంది ఆర్టీసి డ్రైవర్లను ఇతర డిపోలకు కేటాయించారు. మరో 30 మెకానిక్‌లను సైతం వరంగల్ 1, హన్మకొండ, పరకాల, నర్సంపేట, మహబూబాబాద్ డిపోలకు తరలించారు. దీంతో వరంగల్ డిపోలో కేవలం 60 మంది కండక్టర్లు మాత్రమే మిగిలారు.

ప్రత్యామ్నాయమున్నా..

ఎలక్ట్రిక్ బస్సులతో ప్రత్యేకంగా డిపోను ఏర్పాటు చేయడానికి ఆరేపల్లి వద్ద ఆర్టీసి జోనల్ ట్రైనింగ్ కాలేజీ ప్రాంగణంలో 40 ఎకరాల స్థలమున్నా వినియోగించుకోకుండానే వరంగల్ 2 డిపోకు ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించడంతో ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లిందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రైవేటు ఏజెన్సీకి వరంగల్ 2 డిపో..

వరంగల్ 2 డిపోను ఎలక్ట్రిక్ బస్సులను సప్లై చేసిన జెబిఎం కంపెనీ వరంగల్ 2 డిపో మెయింటెనెన్స్ బాధ్యతలను సబ్‌కాంట్రాక్టుకు అప్పగించింది. ఆ ప్రైవేటు సంస్థ వరంగల్ 2 డిపోలోని వాష్ ప్లాంట్, ఏయిర్ కాంప్రెస్సర్, గ్రీసింగ్ తదితర యూనిట్లన్నింటినీ వినియోగించుకుంటుంది. మొత్తం 130 ఎలక్ట్రిక్ బస్సులను ప్రస్తుతం వరంగల్ 2 డిపో నుండి నడుపుతున్నారు. దీంతో ఈ డిపో యావత్తు ప్రైవేటు ఏజెన్సీకి చెందిన సిబ్బందితో నిండిపోయింది. ఆర్టీసికి చెందిన ఉద్యోగులు, కార్మికులతో ఎలాంటి సంబంధం లేకుండా డిపో నడుస్తుండడం పట్ల ఆర్టీసి కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆర్టీసి కార్మికుల ఆందోళన

ప్రజాపాలన నినాదంతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆర్టీసిని ప్రైవేటీకరించమని ప్రకటించి క్షేత్రస్థాయిలో డిపోల వారీగా ప్రైవేటీకరణకు రంగం సిద్ధం చేసి వేగంగా అడుగులు వేయడం పట్ల ఆర్టీసి కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఆర్టీసి మొత్తం ఎలక్ట్రిక్ బస్సులను నింపితే ఉద్యోగ భద్రతకు ముప్పు తప్పదని కార్మికులు తీవ్ర ఆందోళనతో వున్నారు. వరంగల్ ఆర్టీసి రీజియన్‌లో వరంగల్ 2 డిపోలోని మొత్తం ఆర్టీసి బస్సులను ఇతర బస్సు డిపోలకు తరలించి, డ్రైవర్లు, మెకానిక్‌లను సైతం ఇతర డిపోలకు కేటాయించడంతో ప్రైవేటీకరణను రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అమలు చేయడం పట్ల ఆర్టీసి కార్మికులు తీవ్ర ఆగ్రహంతో వున్నారు.

పేదల కడుపు నిపేందుకే సన్నబియ్యం పథకం

రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి బోయినపల్లి సంపత్‌రావు

24వ డివిజన్ ఎల్లంబజార్‌లో సన్నబియ్యం పంపిణీ

నవతెలంగాణ-వరంగల్



పేదలకు కడుపునిండా భోజనం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నం బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిందని, దేశంలోనే ఆదర్శనీయ పథకం సన్నబియ్యం పథకమని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి బోయినపల్లి సంపత్‌రావు అన్నారు. ఆదివారం వరంగల్ నగరంలోని 24వ డివిజన్ ఎల్లంబజార్‌లో గల రేషన్ షాపు 43,17,004లో కార్పొరేటర్ ఆకుతోట తేజస్వినీ శిరీష్ ఆధ్వర్యంలో సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంపత్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటూ వారి సంక్షేమ, అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రేషన్ డీలర్లకు నెలకు రూ.5వేల గౌవర వేతనం, రూ.300 కమీషన్ ఇచ్చి తమను ఆదుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మబ్బు ప్రవీణ్, కొలిపాక శ్రీనాథ్, నాగవెల్లి, సురేష్, మొగిలిచర్ల గిరిధర్, సకినాల రజనీకాంత్, వంకారు ప్రభు తదితరులు పాల్గొన్నారు.

దళిత మాజీ ఎమ్మెల్యేకు ఆలయంలో వివక్ష

స్టేజీపైకి ఆహ్వానించలేదని విమర్శలు

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట మాజీ సర్పంచ్ మాజీ ఎమ్మెల్యే బిజెపి ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్‌కు శ్రీరామ నవమి సందర్భంగా ఆలయంలో దళి తుడనే వివక్ష చూపారని కార్యకర్తలు పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు. వర్ధన్నపేట పట్టణంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యేకే కుల వివక్ష జరిగిందని నిర్వాహకులను, మున్సిపల్ అధికారుల తీరుపై తప్పు పడు తున్నారు. కళ్యాణం సందర్భంగా మండల అధికారులతో పాటు అడిషనల్ కలెక్టర్ పలువురుకి కుర్చీలు వేశారు. కానీ కనీసం స్టేజ్ వద్దకు ఆహ్వానించలేదని కొందరికి మాత్రమే శాలువాలు కప్పి సన్మానం చేశారని, మున్సిపల్ అధికారి ఈసారి కొత్త సాంప్రదాయాలకు తెలియలేపి స్థానికుడని, మాజీ ఎమ్మెల్యే అనే గౌరవం లేకుండా దళితుడనే కారణంతో కుర్చీ వేసి ఆహ్వానించలేదని నలుగురితో పాటు శాలువా కప్పలేదని కొండేటి అనుచరులు పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముందు కుర్చీలోకి ఆహ్వానించక పోవడంతో వెనకాల ఉన్న బెంచ్‌పై కొద్దిసేపు కూర్చొని కొండేటి శ్రీధర్ అక్కడి నుంచి వెనుదిరిగారు. మాజీ ఎమ్మెల్యే మాజీ సర్పంచ్ బిజెపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్‌కు కనీసం గౌరవించలేదని కులవివక్ష కొట్టొచ్చినట్లు కనిపించిందని పలువురు ఆరోపిస్తున్నారు. తన సొంత ఊరిలో ఎన్నో ఏండ్లుగా సీతారామచంద్రస్వామి కళ్యాణం సందర్భంగా దగ్గరుండి కార్యక్రమాలు చేశారని మాజీ సర్పంచ్ హోదాలో ఉన్న పుడు ఏనాడు ఇలాంటి అవమానం జరగలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపాలిటీ అధికారులు కొందరికి శాలువాలు కప్పి స్టేజి ముందుకు కొండేటి శ్రీధర్ ఆహ్వానించక పోవడంలో ఆంతర్యమేమిటని విమర్శిస్తున్నారు. స్థానిక దళిత మాజీ ఎమ్మెల్యేకు అవమానం జరగడం దురదృష్టకరమని, ఆ స్థానంలో ఎవరికైనా ఇలాంటి అవమానం జరగకుండా చూడాలని పట్టణవాసులు వాపోతున్నారు.



ఇనుపరాతి గట్టు భూములపై స్పష్టత

3,900 ఎకరాలు అటవీ శాఖవే..

43.38 ఎకరాలు పట్టా భూములు

త్వరలో ఎకో టూరిజంగా అభివృద్ధి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ధర్మసాగర్ మండలంలోని ఇనుపరాతి గట్టు పరిధిలో రైతులకు, అటవీ శాఖకు మధ్య వున్న వివాదాస్పద భూములపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభ్యర్థన మేరకు రెవెన్యూ అటవీ శాఖల సంయుక్త సర్వేతో వివాదం పరిష్కారమైనట్లు హన్మకొండ ఆర్డీవో ఒక ప్రకటనలో తెలిపారు. అటవీ శాఖ 60ఏండ్ల క్రితం ఇనుపరాతిగట్టు రిజర్వ్ ఫారెస్ట్ బ్లాక్ ఏర్పాటు కోసం ముప్పారం, దేవునూరు, ఎర్రబెల్లి, దామెర, కొత్తూరు గ్రామాల పరిధిలో 3,750 ఎకరాల విస్తీర్ణంతో ప్రతిపాదనలు రూపొందించుకున్నారు. రెవెన్యూ అటవీ శాఖాధికారుల పై గ్రామాల పరిధిలో జాయింట్ సర్వే చేసి 3,956 ఎకరాలు విస్తీర్ణంలో అటవీ శాఖ ఇనుపరాతి గట్టు ఫారెస్ట్ బ్లాక్ ఏర్పాటులో భాగంగా తమ ఆధీనంలో వున్నట్లు నిర్ధారించారు. సర్వే ప్రకారం ముప్పారం గ్రామంలో సర్వే నెంబర్ 213, 214, 215, 216, దేవునూరు గ్రామంలో సర్వేనెంబర్ 403, 404లోని భూములు అటవీ శాఖ వారి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ నందు లేని భూములు అయినప్పటికీ ఇట్టి పట్టా భూములు 43.38 ఎకరాలు అటవీ శాఖ ఆధీనంలో వున్నాయని నిర్ధారించారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ రికార్డులను పరిశీలించి పై సర్వే నెంబర్‌ల భూములలో 23 మంది రైతులు వారసత్వం, కొనుగోలు ద్వారా పట్టాదారులుగా నమోదు అయి వుండగా, గతంలోను మరియు ప్రస్తుతం కూడా పట్టాదారు పాసుపుస్తకాలుజారీ చేయబడి రైతుబంధు సహాయం కూడా పొందివున్నారని నిర్ధారించారు. రైతులకు, అటవీ శాఖకు 43.38 ఎకరాలకు మాత్రమే వివాదం పరిమితమై వుంది. మిగతా 3,900 ఎకరాల అటవీ భూమి విషయంలో వివాదం లేదని నిర్ధారించినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం వున్న భూములను రైతులకు చెందేటట్లు, మిగులు భూములను అటవీ శాఖకు అప్పగించేలా, అటవీ శాఖకు చెందిన భూములను ఇనుపరాతి గట్టు రిజర్వ్ ఫారెస్ట్‌గా ప్రకటించేలాగున జిల్లా కలెక్టర్ నివేదికను అటవీ శాఖకు సమర్పించారు. పది రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. భారతీయ అటవీ చట్టం సెక్షన్ 4 ప్రకారం తదుపరి ప్రకటన చేయడానికి అటవీ శాఖాధికారులు కృషి చేస్తున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభ్యర్థన మేరకు ఇనుపరాతి గట్టును ఎకో టూరిజంగా అభివృద్ధి చేయడానికి 'కుడా' పలు ప్రతిపాదనలతోపాటు స్థిరమైన అటవీప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికను రూపొందిస్తున్నట్లు ఆర్డీవో తెలిపారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల పరిధిలోని వడ్లకొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే నాగరాజు ను పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కష్టసుఖాలను సమదృష్టితో చూడగలిగే స్థిత ప్రజ్ఞత, కర్తవ్య పాలన, ధర్మనిరతి మూర్తీభవించిన శ్రీరాముని చల్లని దీవెనలు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల మీద ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలోని ఏనుగల్ శివారులోని శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో భాగంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, మాజీ ఎంపీటీసీ అత్తి రేవతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాల్య రాజు, సీనియర్ నాయకులు కమ్మగొని ప్రభాకర్ గౌడ్, పోలపల్లి బుచ్చిరెడ్డి, తొర్రి పద్మయాదవ్,మాసాని సువర్ణ, నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో శ్రీరామనవమి పురస్కరించుకొని ఆయా గ్రామాలలో సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు, మండలంలోని చింతనెక్కొండలో లెజెండ్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలో గ్రామానికి చెందిన గజ్వేల్ మండల పంచాయతీ అధికారి రాగి దయాకర చారి సీతారాముల కల్యాణ నిర్వహణ కోసం లక్ష రూపాయలతో పంచ లోహపు సీతా,రామ,లక్ష్మణ, హనుమాన్ విగ్రహాలు తయారు చేసి గ్రామపంచాయతీ కి అప్పగించారు.అలాగే వడ్లకొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్ర ఆలయంలో కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండలంలోని ఏనుగల్ పరిధిలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. గోపనపల్లిలో రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వర్ధన్నపేట : శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం పలు ఆలయాలలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వర్ధన్నపేట పట్టణంలో సీతారామచంద్రస్వామి ఆలయంలో కళ్యాణం సందర్భంగా వరంగల్ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి పట్టు వస్త్రాలు సమర్పించారు మున్సిపల్ కమిషనర్ సుధీర్ బాబు తహసిల్దార్ విజయసాగర్‌లు హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొని వారి మొక్కులు సమర్పించారు. వర్ధన్నపేట ఇల్లంద గ్రామాలలో ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహించారు.పట్టణ పట్టణ కేంద్రంలో జరిగిన పలువురు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, ప్రజాప్రతినిధులు సిలువేరు కుమారస్వామి, సమ్మెట శ్రీనివాస్, తుమ్మల యాకయ్య, అనిమిరెడ్డి నారాయణ రెడ్డి, పెద్దూరి సంజీవరావు, కరిమిళ్ళ సంపత్ రావు, డి. శ్రీనివాస్ రెడ్డి, అన్నమనేని దేవేందర్ రావు, పెద్దూరి రాజ్ కుమార్ హజరయ్యారు.

నెక్కొండ : మండలంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వైభవంగా కళ్యాణ క్రతువు వేడుక నిర్వహించారు. శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆలే కమిటీ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు భవిశాస్త్రి వేడుక నిర్వహించారు. నెక్కొండలోని గన్ను సోదరుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం, చంద్రుగొండ, నాగారం, రెడ్లవాడ, సాయిరెడ్డిపల్లె, అలంకానిపేట, బొల్లికొండ గుట్టపై కళ్యాణం వైభవంగా నిర్వహించారు. శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. బోల్లికొండ గుట్టపై వేడుకలకు ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.మండలంలోని బొల్లికొండ గ్రామంలో బొల్లి కొండగుట్టవద్ద, బొల్లి కొండ గ్రామంలో దాత విజయనిరంజన్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. నెక్కొండలో హోటల్ యజమాని దాసరి శ్రీను నెక్కొండ శ్రీ రామలింగేశ్వర ఆలయం, ఆంజనేయ స్వామి దేవాలయాల్లో అన్నదాన వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

కాశిబుగ్గ : శ్రీరామనవమి సందర్భంగా పలు ప్రాంతాలలో సీతారాముల కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఖిలా వరంగల్ తూర్పు కోటలోని హనుమాన్ గుడి వద్ద జరిగిన శ్రీరామనవమి వేడుకలకు 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ , ప్రజలు హాజరయ్యారు. కార్యక్రమంలో మేకల కుమార్, రఘు, పోశాల శ్రీనివాస్ వాసుదేవ్, రమేష్ కేశవరాజు, మోహన్, సాయి, శ్రీధర్‌రెడ్డి-రమ, వేణు-శోభ దంపతులు పాల్గొన్నారు.

రంగనాథస్వామి దేవాలయంలో ..

ఉర్సు గుట్ట వద్దగల శ్రీ గోదా సీతారంగనాథస్వామి దేవాలయంలో ఆదివారం సీతారాముల కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ మంత్రి కొండ సురేఖ మేయర్ గుండు సుధారాణి సహకారంతో దేవాలయాన్ని పూర్తిస్థాయిలో అభివద్ధి చేసేందుకు నిధుల మంజూరుకు హామీ ఇచ్చారని, విద్యుత్తు లైటింగ్ ఏర్పాటుకు రూ.15లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు హరిప్రసాద్, లక్ష్మీప్రసాద్, స్థానికులు లక్ష్మీనారాయణ, జానదేవ్, నరేందర్, జ్ఞానేశ్వర్, భరత్, కార్తీక్, క్రాంతి, సురేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ లేబర్ కాలనీ చెన్నారెడ్డి కాలనీలోని నాగ విశ్వేశ్వర దేవాలయంలో ఆదివారం సీతారాముల కళ్యాణం వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు హాజరైన కేంద్ర ఖాది చిన్న పరిశ్రమల మాజీ డైరెక్టర్ ఈగ మల్లేశంను కార్యక్రమ నిర్వహకులు, ఆలయ పూజారులు శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో బేతి అశోక్‌బాబు, మామిడాల రమేష్‌బాబు, ఎం.సతీష్, పోతన వెంకటేశ్వర్లు, సిలువేరు కుమార స్వామి, డి.శ్రీనివాస్ రెడ్డి, కరిమిల్ల సంపత్ రావు, అన్నమనేని దేవేందర్ రావు, బేతి రాజు, రవి, బాస్కుల రవీందర్, జి.రాజేష్, రంజిత్, వేణు, తదితరులు పాల్గొన్నారు.



దశదిన కార్యక్రమానికి హాజరైన ఎర్రబెల్లి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు గ్రామానికి చెందిన మాజీ ఏనుమాముల మార్కెట్ చైర్మెన్ తక్కలపల్లి నారాయణరావు తల్లి సుభద్ర దేవి దశదినకర్మ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఆయనతో పాటు పర్వతగిరి సొసైటీ చైర్మన్ ఎం మనోజ్‌కుమార్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

నవతెలంగాణ-వర్ధన్నపేట

మండలంలోని చెన్నారం గ్రామంలో నేడు విద్యుత్ మధ్యాహ్నం 12 గంటల నుండి 3గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు. పంథిని సబ్ స్టేషన్ నుండి చెన్నారం గ్రామానికి వచ్చే విద్యుత్ ఫీడర్ మాత్రమే అంతరాయం కలుగుతుంది. విద్యుత్ మరమ్మతు పనులను చేయడం వలన అంతరాయం కలుగుతుందని వర్ధన్నపేట ఎన్పీడీసీఎల్ ఏఈ తరుణ్ తెలిపారు..



రోడ్డు ప్రమాదంలో బిటెక్ విద్యార్థి మృతి

నవతెలంగాణ-డెస్క్

హసన్‌పర్తి మండల కేంద్రంలోని నల్లగట్టుగుట్ట సమీపంలో హన్మకొండ-కరీంనగర్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉదయ్ సాయి (20) మృతి చెందాడు. ఉదయ్‌సాయి మంచిర్యాల జిల్లాకు రామారావుపేట, ఇందారం ప్రాంతానికి చెందిన వాడిగా గుర్తించారు. ఇతను ఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్(ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్) చదువుతున్నాడు. ఆదివారం శ్రీ రామనవమి పండుగ సందర్భంగా భద్రకాళి దేవాలయం దర్శనం కొరకు తన స్నేహితురాలితో కలిసి అనంతసాగర్ గ్రామం నుండి వరంగల్‌కు బైక్‌పై బయలుదేరాడు. ఎదురుగా హన్మకొండ నుండి అతివేగంతో వస్తున్న టవేరా వాహనం ఢీకొనగా తీవ్ర గాయాలైన అతన్ని స్థానికులు108లో వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హసన్ పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు తెలిపారు.



2000ఎకరాల భూ కబ్జాకు పాల్పడుతున్న 'కడియం' అల్లుడు

మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-ధర్మసాగర్

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అల్లుడు, వరంగల్ ఎంపీ కడియం కావ్య భర్త నజీర్ 2000ఎకరాల భమి కబ్జాకు పాల్పడుతున్నారని, ప్రభుత్వ భూములను కాపాడాల్సిన హన్మకొండ కలెక్టర్ బాధ్యత వదిలేసి ప్రజా ప్రతినిధులకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆరోపించారు. అటవీ శాఖ మంత్రి జిల్లాలోనే అడవులను దోచుకోవడం దారుణమన్నారు. కలెక్టర్ న్యాయం చేయకపోతే సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. ధర్మసాగర్ మండలం దేవనూరు గ్రామంలో కడియం శ్రీహరి అల్లుడు ఎంపీ కడియం కావ్య భర్త నజీర్ బుల్డోజర్లు ఉపయోగించి అడవిని నాశనం చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న తాటికొండ రాజయ్య ఆ స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ కడియం కావ్య భర్త నజీర్ బినామీల పేరుతో రెండువేల ఎకరాలు అక్రమంగా దోచుకోవడానికి అధికారులను వాడుకొని ఇప్పటికే బుల్డోజర్లు పెట్టి అడవిని నరికేస్తూ, కబ్జా చేయడానికి పనులను ప్రారంభించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ భూములపై మరోసారి సర్వే చేసి రెవెన్యూ నెంబర్లు అడవికి బయటే చూపించాలని, అడవిలోకి పోతే ఊరుకోమన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా దీర్ఘకాల పోరాటం చేసి అడవి భూములు కాపాడుతామని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యేను అవమానించిన వారిపై చర్య తీసుకోవాలి

మాదిగ ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములు

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట సీతారామచంద్రస్వామి ఆలయంలో కళ్యాణం సందర్భంగా దళిత మాజీ ఎమ్మెల్యే అని వేదిక వద్దకు ఆహ్వానించకపోవడంతో పాటు కొందరికి శాలువాలు కప్పి మాజీ ఎమ్మెల్యేలు స్థానికుడైన మాజీ సర్పంచ్ బిజెపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్‌పై కుల వివక్ష చూపారని, దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని,క్షమాపణ చెప్పే వరకు తాము ఊరుకోమని జన్ను రాములు డిమాండ్ చేశారు. పూజారుల పనితీరు ఏం మాత్రం మారడం లేదన్నారు. ఇప్పటికీ కులం పట్టింపు మతాల పట్టింపు ముఖాలు చూసి పూజలు చేసే పూజారులు ఇకనైనా మారాలన్నారు. చట్టాలలో మార్పు వచ్చినా మనుషుల్లో మార్పు రావడం లేదన్నారు.



బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే నాయిని పరామర్శ

నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

కాజీపేట్ 63వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలి భర్త సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ రజాలి వెరికోల్ సర్జరీ చేయించు కోగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆదివారం వారి స్వ గృహానికి వెళ్లి సయ్యద్ రజాలిని పరామర్శించి ఆరోగ్య బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ దంపతులు, జిల్లా అధికార ప్రతినిధి మహమ్మద్ అంకుష్, నాయకులు షేక్ అజ్గర్, బంక సంపత్‌యాదవ్, నాయిని లక్ష్మారెడ్డి, పల్లె రాహుల్‌రెడ్డి, బబ్లు, సిరిల్ లారెన్స్, విజయ్, డామినిక్, తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవం సీతారాముల కల్యాణం





నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట్ 47వ డివిజన్ రైల్వే టెంపుల్ రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతరామచంద్రమూర్తి కళ్యాణ మహెూత్సవంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి మహమ్మద్ అంకుష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, నాయిని లక్ష్మా రెడ్డి, సీనియర్ నాయకులు ఇప్ప శ్రీకాంత్ డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్, సిరిల్ లారెన్స్ ,పల్లె రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మడికొండ మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయ పరిసర ప్రాంతంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాములు కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై పట్టువస్త్రాలు సమర్పించారు. తొలుత ఆలయ చైర్మన్ రవిచంద్ర, ఎమ్మెల్యేను స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో టీపీసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు, సీనియర్ నాయకులు కమ్మగొని ప్రభాకర్‌గౌడ్, పోలపల్లి బుచ్చిరెడ్డి, ఆలయ చైర్మన్ పైడిపాల రఘు చందర్, కాజీపేట మండల అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్, డివిజన్ల అధ్యక్షులు కుర్ల మోహన్, వస్కుల నాగరాజు, కాంటెస్ట్ కార్పొరేటర్లు బైరి లింగమూర్తి, వస్కుల శంకర్ పాల్గొన్నారు.

సుబేదారి : రెవెన్యూ కాలనీ 49 వ డివిజన్‌లో శ్రీ రాముల వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మానస రాంప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, నాయిని లక్ష్మా రెడ్డి, సీనియర్ నాయకులు పల్లె రాహుల్ రెడ్డి, నాగపరి కరణ్ పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : శ్రీ రామ నవమి సందర్భంగా హన్మకొండ 54వ డివిజన్ హనుమాన్ నగర్ డబ్బాలులోని ఆంజనేయస్వామి దేవలయంలో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రజిత శ్రీనివాస్, పోతుల శ్రీమాన్, జిల్లా నాయకులు గుంటి స్వప్న వరుణ్ గౌడ్, నిఖిల్, గాంధ్ల స్రవంతి, కోడెపాక గణేష్, బోనగాని యాదగిరి గౌడ్, కేబుల్ టివి సతీష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, నాయిని లక్ష్మా రెడ్డి, సీనియర్ నాయకులు పల్లె రాహుల్ రెడ్డి, గుత్తికొండ సురేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రామ నవమి సందర్భంగా హన్మకొండ రుద్రేశ్వర స్వామి వేయి స్థంబాల గుడిలో జరిగిన నిమి వంశోద్భవులు, రామచంద్రమూర్తి వారి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొని సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్, నాయిని లక్ష్మా రెడ్డి, మాడిశెట్టి రాజ్ కుమార్, మాడిశెట్టి సతీష్, పల్లె రాహుల్ రెడ్డి, పల్లం రమేష్, ఆలయ అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణ మహెూత్సవంలో హనుమకొండ చౌరస్తా కాకాజీ కాకాజీ కాలనీలో జలేశ్వరం ఆలయంలో ఘనంగా సీతారాంల కళ్యాణం వేడుకలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ మట్ట శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కష్టసుఖాలను సమదృష్టితో చూడగలిగే స్థిత ప్రజ్ఞత, కర్తవ్య ధర్మనిరతి మూర్తీభవించిన శ్రీరాముని చల్లని దీవెనలు ప్రజల మీద ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

శాయంపేట : మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి, పర్వతవర్ధిని సమేత శివ మార్కండేయ ఆలయాల సముదాయంలో శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారామ చంద్రస్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్ పద్మావతి దంపతులు స్వామివార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు మార్త రాజకుమారస్వామి వార్ల కళ్యాణోత్సవాన్ని వైభవంగా మంత్రోత్సవాలతో నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కుసుమ శరత్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ధర్మసాగర్ : మండలంలోని ముప్పారం గ్రామంలో మహిమాన్వితమైన ముఖ్యనాథస్వామి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా పునః ప్రాణప్రతిష్ట తరువాత మొట్ట మొదటి సారిగా శ్రీ సీతారామచంద్రుల కళ్యాణం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పునః నిర్మాణ వ్యవస్థాపక చైర్మన్ శివసాని ప్రవీణ్ మాట్లాడుతూ సీతారామల కళ్యాణ కార్యక్రమానికి బొల్ల శ్రీనివాస్, సరిత , బొల్ల నరేష్ , నవ్య దంపతులు ఉత్సవ విగ్రహాలు, బంగారు పుస్తెలు, పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించి కళ్యాణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. స్వామి వారి తలంబ్రాలను పానుగంటి రమాదేవి వెండి మట్టెలు, ఉత్తర జంజరాలు అందజేశారు. ఆలయ కమిటీ ప్రదాన కార్యదర్శి పల్లె రమేష్, ఉపాధ్యక్షులు, గుంటిపల్లి సంపత్ కుమార్, ఉపకార్యదర్శి ఎతిరాజుల నర్సింహస్వామి, ధర్మకర్తలు బొల్ల శ్రీనివాస్, ఎర్ర చేరాలు, కందుకూరి రమేష్, వజ్ర రాజబాబు, పిన్నింటి సంజీవ రెడ్డి, మద్రిపల్లి వెంకటస్వామి, గుంటి రవి, కోరుకొప్పల రాజు దంపతులు స్వామి వారికి తలంబ్రాలు సమర్పించారు.

ఎల్కతుర్తి : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారామ చంద్రస్వామి కళ్యాణ కార్యక్రమం మండలములోని అన్ని గ్రామాలతో పాటు, వల్లభాపూర్‌లోని పశుపతినాథస్వామి శివాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆలయ అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి తెలిపారు. కార్యక్రమంలో అమ్మవారి తరుపున సోమ అనూష సతీష్ దంపతులు, స్వామివారి తరపున గొంగళ్ళ స్వరూప శివకుమార్ దంపతులు కళ్యాణం నిర్వహించి, భక్తులు అందరూ తీర్థ ప్రసాదములు స్వీకరించారాని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ చైర్మన్ డాక్టర్ గంజి భవనారుషి, రామారావు, రవీందర్రావు, అనంత రాములు, కృష్ణారావు, వెంకటేశ్వర్లు, రమేష్, సుదర్శన్, స్వామి భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఐనవోలు : మండల పరిధిలోని పంథిని గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో అంగరంగ వైభోగంగా నిర్వహిస్తున్న శ్రీ సీతారాములు కళ్యాణ మహోత్సవంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యేను సత్కరించి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే నాగరాజుని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆలయానికి రంగులు వేయించిన దాత విజయ్‌ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో టీపీసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, సీనియర్ నాయకులు కమ్మగొని ప్రభాకర్‌గౌడ్, మండలాధ్యక్షుడు సమేట మహేందర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాడురీ మల్లేశం, నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, మాజీ గ్రామ ఉపసర్పంచ్ బండి మహేందర్, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం ఉప ఆలయమైన ఆంజనేయస్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్‌రావు మల్లికార్జున దేవాలయం నుండి పట్టు వస్త్రాలు తీసుకువచ్చారు. అనంతరం టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు దంపతులు భక్తులకు అన్నదానం చేశారు.

నడికూడ : మండలంలోని కౌకొండ గ్రామంలోని శ్రీఉమామహేశ్వరస్వామి దేవస్థానంలోని ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పేర్వాల రత్నాకర్ రావు, ప్రధాన కార్యదర్శి గురిజాల తిరుపతి ఆధ్వర్యంలో అభయాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణం వేదపండితుల సమక్షంలో గ్రామప్రజల సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.కార్యక్రమానికి గ్రామస్తులంతా భక్తిశ్రద్ధలతో ఆడపడుచులు మంగళ హారతులతో ఆలయానికి చేరుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి, ప్రత్యేక ఆహ్వానితులు స్థానిక ఎస్ఐ కొంక అశోక్, లేదళ్ల రత్నాకర్‌రావును ఉత్సవ కమిటీ సాధారంగా ఆహ్వానించారు. మండల కేంద్రంతో పాటు సర్వాపూర్, కంఠాత్మకూర్, పలు గ్రామాలలో కలయ కమిటీల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

దామెర : మండలంలోని ఓగ్లాపూర్, ఊరుగొండ, దుర్గంపేట, దామెర, వెంకటాపూర్, తక్కలపాడు, పసరుగొండ, దమ్మన్నపేట మొదలైన అన్ని గ్రామాలలో శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ క్రతువును వేద బ్రాహ్మణులు నిర్వహించగా ఆనందంతో తిలకించారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు కావలసిన సౌకర్యాలను మండపాల వద్ద దేవాలయాల వద్ద ఏర్పాటు చేశారు.

ఆత్మకూరు : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆధ్యాంతం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. శిరిడి సాయిబాబా ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా కళ్యాణ నిర్వహణ దాతలు వీలా సాగరపు నాగరాజు, గట్టు రఘు, జిన్న భూపాల్ రెడ్డి దంపతులు పూజది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ పూజారి పవన్‌కుమార్ శర్మ వేద మంత్రోచ్చారణల మధ్యన సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు.అనంతరం భక్తులకు మహానదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాలా ట్రస్ట్ చైర్మన్ కోమాడ్ల చంద్రారెడ్డి, ట్రస్ట్ సభ్యులు బూర సతీష్, గట్టు రఘు ,రేవూరి సంజీవరెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకకన్నుల పండువగా జరిగింది. ఆయా గ్రామాల వీధుల్లో సీతారామ కళ్యాణం రథయాత్రలు అంగరంగ వైభవంగా సాగింది.

నక్కలగుట్ట : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ఎక్సైజ్ కాలనీ, వడ్డేపల్లి, కాకతీయ కాలనీ, డబ్బాల్, ప్రశాంత్ నగర్‌లోని దేవాలయాలలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవాలకు కుటుంబ సమేతంగా హాజరైన మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అనంతరం మాట్లాడుతూరాముని జీవన విధానంఎంతో ఆదర్శవంతమైనదని,పిత వాక్య పాలన, ధర్మస్థాపన, దుష్ట శిక్ష వంటి గొప్ప కార్యాలను శ్రీరాముడు ఆచరించారని,శ్రీరాముని ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలు, శాంతి, ఆనందంగా జీవించాలని కోరుకున్నారు.





వైభవంగా సీతారామచంద్రుల కల్యాణం

నవతెలంగాణ-నయీంనగర్

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 56వ డివిజన్ గోపాలపూర్‌లోని మహాలక్ష్మి దేవాలయంలో దేవాలయ చైర్మన్ కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో కమిటీ, అర్చకులు శ్రీ సీతా రామచంద్రుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కనుల పండుగగా జరిగిన సీతరామచంద్రుల కల్యాణాన్ని వీక్షించారు. అనంతరం డివిజన్‌లోని జవహర్ కాలనీ,పరిమళ కాలనీ, ఆర్టీసీ కాలనీ, దేవాలయాలలో జరిగిన శ్రీసీతరామచంద్రని కళ్యాణ మహోత్సవానికి హాజరై సునీల్ మాట్లాడారు. ఈ కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎంపిటిసిలు దూలం రఘుపతి, దూలం రాజుగౌడ్, గీత కార్మికుల విభాగం చైర్మన్ బొమ్మ చంద్రమౌళిగౌడ్, లోకిని చందర్, సారంగపాణి,సివిఆర్ కన్వెన్షన్ హాల్ మేనేజింగ్ డైరెక్టర్ వల్లాల రాజ్‌కుమార్ ప్రజాతంత్ర వేదిక అధ్యక్షుడు తుపాకుల దశరథం, మీసాల రమేష్, గూడెం రమేష్, వివిధ కాలనీల పెద్దలు, ప్రముఖులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

వడ్డేపల్లిలో...

వడ్డేపల్లిలోని సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యమంలో చైర్మన్ చిన్నాల రంగయ్య, వైస్ చైర్మన్ ప్రభాకరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వాసుదేవరెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస రావు, మేనేజర్ లక్ష్మీప్రియ, మహిళలు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజుపై తప్పుడు ప్రచారం చేసిన కొంతమంది వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా జాటోత్ శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ అసభ్య ఆరోపణలు, వీడియోలు చేసిన వారిపై చర్య తీసుకొని కఠినంగా శిక్షించాలని శ్రీనివాస్ నాయక్ డిమాండ్ చేశారు. కొంతమంది ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. 15నెలలోనే అనేక సంక్షేమ పథకాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు, రైతు రుణమాఫీ, రైతుబంధు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, చదువుకున్న యువతీ యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్,



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిన్నింటి సునీల్‌రావు, ఐనవోలు దేవస్థానం డైరెక్టర్ దారంపూర్ణ చందర్, పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కుసం రామచందర్, పర్వత వీల్ మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, పర్వతగిరి మహిళా నాయకురాలు మాసాని సువార్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్యక్షులు గొడుగు వినయ్, కొమ్ము రమేష్, వంగసాయి, బొట్ల వెంకన్న,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం ఇల్లంద ప్రధాన రహదారిపై సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిని గుర్తుతెలియని కారు ఢీకొట్టడంతో సాతుపల్లి ఎల్లయ్య (55)అక్కడికక్కడే మృతి చెందాడు. ఇల్లంద గ్రామంలో పండగపూట విషాదం చోటుచేసుకుంది సైకిల్‌పై వెళుతున్న వ్యక్తిని అతివేగంతో వెళుతున్న గుర్తుతెలియని కారు ఢీకొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఢీకొట్టిన కారు వేగంగా తప్పించుకొని వెళ్లడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వర్ధన్నపేట పోలీసులు హుటాహుటిన చేరుకుని ఆరా తీశారు. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో కారు ఆచూకీ లభ్యమైనట్లు తెలిసింది. బాధితుల ఫిర్యాదు మేరకు వర్ధన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తమ భూములు తమకు ఇవ్వాలని రైతుల ధర్నా

అడ్డుకుంటున్న వారి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-ధర్మసాగర్

ఇనుపరాతి గుట్టల సమీపంలో ఆనుకునే ఉన్న పేదల భూములను వెంటనే ఇవ్వాలని మండలంలోని నారాయణగిరి, ముప్పారం రైతులు డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామంలోని ప్రధాన రహదారిపై భూములను అడ్డుకుంటున్న వారి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సుమారు 40ఏండ్ల నుంచి తాతల ముత్తాతల నుంచి తమకు వచ్చిన భూములను తమకు ఇవ్వాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి, కలెక్టర్‌కు తీసుకెళ్లామని తెలిపారు. వెంటనే ఎమ్మెల్యే, కలెక్టర్ స్పందించి తమ భూములపై సర్వే చేయించారని, కానీ ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ భిక్షపతి కొంతమంది మాయమాటలకు తలొగ్గి తమ భూములను ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములను చదును చేస్తుండగా ఫారెస్టు అధికారులు అడ్డకోవడం, మాజీ ఎమ్మెల్యే రాజయ్య రైతులకు వ్యతిరేకంగా మాట్లాడం బాధాకరమన్నారు. ఈ మధ్యకాలంలో కలెక్టర్ తమ భూముల సమస్యపై రికార్డులు పరిశీలించి వెంటనే రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతో జాయింట్ సర్వే నిర్వహించారని, ఆ సర్వేలో తమ భూములు పట్టా భూములే అని



తేలిందన్నారు. దీనిపై రెండు మూడు రోజులు విచారణకు వ్యవధి కావాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బిక్షపతి తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూములకు అడ్డొచ్చే ఏ రాజకీయ నాయకులకైనా, మాజీ ఎమ్మెల్యేకైనా, ఎంతటి వారినైనా ఊర్లోనికి రాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ముప్పారం నారాయణగిరి రైతులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలు వెంటనే విడుదల చేయాలి

-డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి

నవతలెంగాణ-నయీంనగర్

ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి, వెంటనే పెండింగ్లో ఉన్న డీఏలను మంజూరు చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ లింగారెడ్డి కోరారు. డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం ఆదివారం హనుమకొండ కేఎల్ఎన్ రెడ్డికాలనీ డిటీఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి .లింగారెడ్డి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరాలు అయినను ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరింపబడ లేదని, ఐదు డిఏలు పెండింగ్లో ఉన్నాయని ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల కావడం లేదని, పెండింగ్ బిల్లులు మంజూరు కావడం లేదని విమర్శించారు.మొదటి పీఆర్సి గడువు జులై 2023



నాటికే ముగిసిందని,వెంటనే పిఆర్సి నివేదికను తెప్పించుకొని వేతనాలను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎన్. సుభాషిని,డి.రమేష్, కార్యదర్శి ఎన్.భాస్కర్‌రెడ్డి,రాష్ట్ర కౌన్సిలర్లు జి.ఉప్పలయ్య, డాక్టర్ ఎం.సారంగపాణి పాల్గొన్నారు.

మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఎలుకతుర్తి

తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు అంబాల ఆర్యరాజ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, మరియు హనుమకొండ జిల్లా కో కన్వీనర్ సాతూరి రాజమౌళి, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గొర్రె థామస్ హాజరయ్యారు. మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా పాక రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామకపత్రం అందజేశారు. ప్రధాన కార్యదర్శిగా అంబాల నాగేష్,



డైరెక్టర్లుగా ఆరేపల్లి చంద్రమౌళి, గొర్రె తిరుపతి, మంద కుమారస్వామి, జన్ను వినోద్, ఎర్రోళ్ల రాజేష్‌ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల మాజీ చైర్మన్ నార్లగిరి శ్రీనివాస్, సాతూరి చంద్రమౌళి, ఎర్రోళ్ల జగన్, గడ్డం సంజీవ్, కామెర లక్ష్మణ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం ఏప్రిల్ 07, 2025

సీఐటీయూ ఆధ్వర్యంలో రణదీవే వర్ధంతి



నవతెలంగాణ-భూపాలపల్లి

సీఐటీయూ ఆల్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు బిటి రణదివే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కారల్ మార్క్స్ కాలనీలోని శ్రామిక భవనంలో సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రణదీవే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరి రమేష్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుదారి రమేష్, సీఐటీయూ నాయకులు వెలిశెట్టి రాజయ్య,గడప శేఖర్,రవికుమార్, రాజేందర్, విజయలక్ష్మి, మహేందర్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయాల వద్ద బందోబస్తు : డీఎస్పీ



నవతెలంగాణ-ములుగు

ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీరామనవమి జరుగు ఆలయాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసినట్టు ములుగు డీఎస్పీ నలువాల రవీందర్ తెలిపారు. ఆదివారం సంబంధిత ఏర్పాట్లను ములుగు సీఐ వి శంకర్, ములుగు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరరావులతో కలిసి ఆయన పరిశీలించారు. ఆలయాల వద్ద ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడారు. శ్రీరామనవమి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా తగు చర్యలు తీసుకుంటున్నామని డీఎస్పీ తెలిపారు.



రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేడ్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వ్యక్తుల ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని 7, 26 వార్డు(టీ - 2 క్వార్టర్స్)ల్లో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగం పరిరక్షణ పాదయాత్రలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా బాపూజీ, అంబేద్కర్, రాజ్యాంగం చిత్రపటాలకు పూలమాల వేసి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేడ్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబేడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ యాత్రలో మాజీ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, పానుగంటి హారిక, సజనపు స్వామి,అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర కొమురయ్య, పొనకంటి శ్రీనివాస్, లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

సన్నబియ్యంతో పేదల ఇంట్లో పండుగ

భూపాలపల్లి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్



నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీతో పేదల ఇంట్లో పండుగ వాతావరణం నెలకొందని భూపాలపల్లి జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని ఎడ్లపల్లి గ్రా మంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జంగిడి సమ్మయ్య ఆధ్వర్యంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్నీ చేపట్టారు. సన్నబియ్యం పంపిణీ దేశ చరిత్రలోనే చారిత్రాత్మకమన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యం పంపిణీ పథకం అమలు చేయడంపై సీఎం రేవంత్ రెడ్డి,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమర్ రెడ్డి, ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుకు కృత జ్ఞతలు తెలిపి వారి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. మాజీ సర్పంచ్ జనగామ స్వరూప-బాపు, బాబు, కాంగ్రెస్ నాయకులు జనగామ లక్ష్మీరాజు, చెన్నవేణి భాగ్యమ్మ, విజయగిరి సమ్మయ్య,తోకరి శంకర్, కామ వెంకటేశ్వర్లు ,జనగామ శంకర్, బత్తుల తిరుపతి,గుర్రం సారయ్య,తోట బుచ్చయ్య, లావుడి యా ప్రశాంత్, మంథని రాజకుమార్, తొగరి రాకేష్,బత్తుల సంతోష్, పోగు రమేష్ పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ దేశానికి ఆదర్శం

- తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య
- మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు

నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం దేశానికే ఆదర్శమని తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దతూండ్ల, అడ్వాలపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు జక్కుల వెంకటస్వామి యాదవ్,అజ్మీరా రాజు నాయక్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్ల ద్వారా సన్నబియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంథని నియోజకవర్గంలో 41,045మంది కార్డుదారులున్నారని ఈ పథకం అమలుతో 1,17,069మంది లబ్దిదారులకు ప్రయోజనం చేకూరనుందని తెలిపారు. పార్టీ నాయకులు అడ్వాల మహేష్, మంత్రి రాజ సమ్మయ్య,అజ్మీరా రాజునాయక్, విష్ణువర్ధన్‌రెడ్డి, రమణరెడ్డి, అడ్వాల శ్రీనివాస్, పొలం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్

- మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆరు గ్యారంటీల్లో భాగంగా మేనిఫెస్టోలో పొందుపర్చిన సన్నబియ్యం పంపిణీ పథకం అమలు చేస్తామనే మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేపట్టి దేశంలోనే నెంబర్ గా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య అన్నారు. ఆదివారం మండలంలోని పాతరుద్రారంలో సన్నబియ్యం పంపిణీ చేపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చంద్రగిరి సంపత్, మాజీ వార్డు సభ్యుడు చిగురు సదయ్య, సింగిల్ విండో డైరెక్టర్ సంగ్గెం రమేష్, కాంగ్రెస్ నాయకులు చంద్రమోహన్, చంద్రగిరి అశోక్, పగడాల లింగయ్య, అల్లాడి సురేష్, గాదె గట్టయ్య,నగరపు ప్రభాకర్, జడి రాజయ్య, జాడి సమ్మయ్య, మహేష్, శంకర్, రమేష్ పాల్గొన్నారు.

ధనికులతో పాటు నిరుపేదలు కూడా...



నవతెలంగాణ-మహదేవపూర్

ధనికులతో పాటు నిరుపేదలు కూడా సన్నబియ్యం తినాలనే మంచి ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం మహా ముత్తారం మండలం, బోర్ల గూడెం గ్రామపంచాయతీ (గాదరంపల్లి) గ్రామంలో,రేషన్ లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. దొడ్డు బియ్యం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడంతో పాటు పేదలకు సన్న బియ్యం అం దించాలనే కృతనిశ్చయంతో ప్రజా ప్రభుత్వం ఉందని తెలిపారు. మహిళా మండల అధ్యక్షురాలు సుజాత, బోర్లగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు నవ రాంనాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుదాటి సుగుణాకర్ రావు, యువజన కాంగ్రెస్ నాయకులు పవన్‌కుమార్, తదితరులు ఉన్నారు.

మహదేవపూర్ : తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంను ఆదివారం మెట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధి రేషన్ షాపులో ఆదివారం ప్రారంభించారు. మాజీ సర్పంచ్ ముల్కల్ల శోభ రవీందర్ రెడ్డి డీలర్ విన్నప రెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ మొగిలి ఈశ్వరమ్మ కాంగ్రెస్ మాజీ వార్డ్ మెంబర్లు, తదితరులు పాలొన్నారు.

కన్నెపల్లిలో సన్నబియ్యం పంపిణీ

కాళేశ్వరం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కన్నెపల్లి గ్రామ పంచాయతీ పరిధి రేషన్ షాపులో ఆదివారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మాజీ సర్పంచ్ ముల్కల్ల శోభ రవీందర్‌రెడ్డి, నాయ కులు కలిసి పంపిణీ చేసారు. డీలర్ విన్నపు రెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ మొగిలి, ఈశ్వరమ్మ, మాజీ వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండానే..?



- జేసీబీలు పెట్టి కూలీల పొట్టగొడుతున్న కాంట్రాక్టర్ !
- అడుగంటిపోతున్న భూగర్భజలాలు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-కాళేశ్వరం

ఇసుక తరలింపు



జయశంకర్-భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుండి 26 వరకు సరస్వతీ పుష్కరాలు జరగనున్నాయి. త్రివేణి సంఘమం వద్ద పుష్కరాలను ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తుంటే ఇక్కడే గోతులు తీస్తూ గోదావరి నదిని కొల్లగొడుతూ అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. దాదాపు 3మీటర్ల లోతుకు ఇసుక తీయడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. సంబంధిత పనులకు ఇసుక అవసరం ఉంటుంది. ఇదే అదునుగా సదరు కాంట్రాక్టర్ ఎలాంటి అనుమతులు లేకుండా ఏకంగా గోదావరి నదిలోకి జేసీబీ దించి ట్రాక్టర్లతో అక్రమంగా ఇసు కను తోడేస్తున్నట్టు ఆరోపణలొస్తున్నాయి. నాలుగు చోట్ల పెద్ద ఎత్తున డంపింగ్ చేసి స్థానిక కాంట్రాక్టర్‌లకు అ మ్ముకొని కోట్ల రూపాయలు దండుకుంటున్న పరిస్థితి. ఇంత జరుగుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడక పోవడం గమనార్హం. వారి మామూళ్ల వారికీ ముడితే చాలు అన్న చందంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తు న్నారు. ఇక్కడ ఓ బడా కాంట్రాక్టర్ తన అధికార బలంతో తాను స్థానికుడిని చెప్పుకుంటూ అధి కారులను భయభ్రాం తులకు గురిచేస్తూ ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు పాల్ప డుతున్నట్టు ఆరోపణలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుకపై ఉక్కు పాదం మోపుతుంటే ఇక్కడ మాత్రమే యధేచ్ఛగా ఇసుకను అక్రమంగా తోడేస్తుండడం శోచనీయ మని పర్యావరణ ప్రేమికులు వాపోతున్నారు. గోదావరి లో ఇసుక అక్రమ రవాణాతో ఇప్పటికే ఇసుక రేనువు కూడా కనిపించకుండా పెద్ద పెద్ద బండ రాళ్ల బయటికి వచ్చి గుట్ట ల్లా తలపిస్తున్నాయని పలువురు చెబుతున్నారు. ఇక్కడి సరస్వతి ఘాట్ వద్ద ఇలానే ఇసుక రవాణా జరిగితే గోదావరి నదిలో ఇసుక రేణువు కూడా కనిపించకుండా పోతుందని స్థానికులు పేర్కొంటున్నారు. అభివృద్ధి పనులకు ఇసుక కా వాలంటే ముందుగా అనుమతులు తీసుకోవాలి. కూలీలతోనే ఇసుక లోడింగ్ చేపట్టాలి. ఇవేమి పట్టించుకోకుండా జేసీబీలు పెట్టడంతో సుమారు 200మంది కూలీలకు పని లేకుండా పోతోందని, వారి పొట్ట కొడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలి : మంత్రి దుద్దిళ్ల



నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)

కాటారం మండలంలో మంత్రి స్వస్థలం ధన్వాడ గ్రామంలోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు, తన సోదరుడైన దుద్దిళ్ల శ్రీను బాబు హాజరై కళ్యాణాన్ని కన్నులారా తిలకించారు. ముందుగా మంత్రి స్వామివారి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. అర్చకులు మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు, తన సోదరుడైన శ్రీనుబాబుకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. మంథని, భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాలతోపాటు, యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరు సుభిక్షం ఉండాలని ఆకాంక్షించారు. పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల సందర్శకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం





- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్

నవతెలంగాణ-ములుగు

జిల్లా కేంద్రంలోని ములుగు రామాలయం, గొల్లవాడ రామాలయం, ఇంచర్ల రామాలయంలో ఆదివారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్యక్షులు పైడాకుల అశోక్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పాల్గొని కళ్యాణాన్ని వీక్షించి, స్వామి వార్ల ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అత్యంత వైభవంగా ప్రతి ఏటా నిర్వహించే వివాహ వేడుక సీతారాముల వివాహ వేడుక అన్నారు. ప్రతి ఒక్కరు సుఖఃసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ చిక్కుల రాములు,జిల్లా అధికార ప్రతినిధి కుమార్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ గౌడ్, పిఎస్ఎస్ మాజీ చైర్మన్ సమ్మిరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి గండ్రత్ జయాకర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఓంప్రకష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాట్టేవాడ తిరుపతి, జిల్లా నాయకులు లక్కీ, యూత్ నాయకులు ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణం కమనీయం...



కన్నులపండువగా సీతారాముల కళ్యాణం
దేవాలయాలకు పోటెత్తిన సందర్శకులు
భూపాలపల్లిలో పలు ఆలయాలకు హాజరైన ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-భూపాలపల్లి

కళ్యాణం కమనీయం. సీతా రాముల కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 12 మండలాల్లోని పలు గ్రామాలతో పాటు భూపాలపల్లి మున్సిపాలిటీ లోని పలు వార్డులలో భక్త జనులు వీక్షిస్తుండగా మాంగళ్యధారణ జరిగింది. పలు ఆలయాలు రామనామ స్మరణతో మారు మోగాయి. వేద పండితులు, అర్చకుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది. పలు ఆలయాల్లో జరిగిన సీతారాముల కళ్యాణం చూసేందుకు సందర్శకులు పోటెత్తారు. పలు ఆలయాల్లో నిర్వాహకులు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించి భక్తిని చాటుకున్నారు.

భూపాలపల్లి నియోజకవర్గంలో పలు ఆలయాల్లో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీ శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవంతో పాటు శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. మొదటగా సుభాష్ కాలనీ రామాలయంలో రూ.20 లక్షల సిడిపి నిధులతో కల్చరల్ హాల్‌కు మరమ్మతు పనులు పూర్తి కాగా వాటిని ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం మండలంలో ఏర్పాటు చేసిన సీతారాముల వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం సాగిం చాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. పీసీసీ సభ్యులు మధు,మాజీ కౌన్సిలర్ లు దాట్ల శ్రీనివాస్,అనిల్,జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, ఆకుల మహేందర్, దీప్తి వ ధ్వీరాజ్, లతోపాటు ఆలయ నిర్వాహకులు అర్చకులు ఉన్నారు.



వేణుగోపాల స్వామి ఆలయంలో...

భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాదం నిర్వహించారు. బిరుదు రాములు, ఎర్రం సతీష్ కుమార్, గట్టు మహేందర్, పొన్నం సమ్మయ్య, ఊరుగొండ సుధాకర్,కత్తి తిరుపతి, సుంకరి ప్రమోద్, తోడేటి విజేందర్, ఆవుల శివ, శ్రీనివాస్, సంపత్, రాజు, రఘు, ప్రవీణ్ శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కళ్యాణానికి హాజరైన ఎమ్మెల్యే



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని వివిధ ఆలయాలలో ఆదివారం కన్నుల పండగలా సీతారాముల కళ్యాణం జరిగింది. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. ఎమ్మెల్యే స్వగ్రామం బుద్ధారం లోని శ్రీ పర్వత వర్ధిని దేవాలయంలో ఎమ్మెల్యే సత్యనారాయణరావు, పద్మ దంపతులు సీతారామచంద్రస్వామి కళ్యాణంలో పాల్గొన్నారు. అనంతరం ఘనపురం మండల కేంద్రంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయంలో పాల్గొన్నారు. చెల్పూర్. ధర్మారావుపేట, లక్ష్మారెడ్డిపల్లి, సీతారాంపురం, గాంధీనగర్. మైలారం, బసవరాజు పల్లి, పరుశురాంపల్లి, నగరంపల్లి, తదితర గ్రామాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని కోరారు. అలాగే గణపురం మండల కేంద్రంలోని సీతారామచంద్ర స్వామి దేవాలయంలో, చెల్పూర్ పాపయ్యపల్లి రామాలయం టెంపుల్‌ల, బుద్ధారంలోని శ్రీ పర్వతవర్ధిని దేవాలయం, తదితర దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని రామాలయంలో సీతారాముల కళ్యాణం మహోత్సవానికి హాజరైన భక్తులకు చెల్పూరు ముస్లింలు ఆదివారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. 550 మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసి నట్లు వారు తెలిపారు.

మండలవ్యాప్తంగా సీతారాముల కళ్యాణం



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. చల్వాయి, పస్రా, గోవిందరావుపేట, దుంపెల్లి గూడెం మండలంలోని ప్రతి గ్రామంలో కూడా చలువ పందిళు వేసి సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలోని దేవాలయాలు మండపాలలో కళ్యాణ తంతును పూర్తి చేశారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. రాజకీయ పార్టీల నాయకులు గ్రామ గ్రామాన తిరుగుతూ గ్రామ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు వ్యాపార సంస్థలు రాజకీయ నాయకులు బ్యానర్లు కటౌట్లు ఏర్పాటు చేశారు.

బీటి రణదీవే ఆశయాలు కొనసాగిద్దాం



నవతెలంగాణ- ములుగు

కార్మిక ఉద్యమ నాయకులు, సీఐటీయూ అఖిల భారత వ్యవస్థాపక అధ్యక్షులు బీటి రణదీవే ఆశయాలు కొనసాగిద్దామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం బిటి రణదీవే 35వ వర్ధంతి సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో రణదివే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... మొదట టెక్స్టైల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, తర్వాత రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించారన్నారు. 1928 లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడయ్యారని, నాటి నుండి ఏఐటీయూసీ నాయకులుగా 1969 వరకు క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. 1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చాక ఉమ్మడి కార్మిక వర్గ ఉద్యమంలో సంస్కరణ ధోరణినీ వ్యతిరేకించి 1970లో ఐక్యత, పోరాటము అనే నినాదంతో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీ ఐ టీయూ) ఏర్పడిందన్నారు. సీఐటీయూకు మొట్టమొదటి అధ్యక్షులుగా 1970లో ఎన్నికయ్యారని అన్నారు. ఆయన జీవితకాలం మొత్తం సోషలిజం స్థాపన కోసం కృషి చేశారని ఆయన సేవలు కొనియాడారు. కార్మిక వర్గ రాజ్య స్థాపన కోసం పనిచేయడమే రణదీవెకు మనమిచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ నీలాదేవి, సీఐటీయూ మండల నాయ కులు సద్దాం హుస్సేన్, నారాయణ, డివైఎఫ్ఐ జిల్లా నాయ కులు రత్నం ప్రవీణ్, కలువల రవీందర్, కుర్ర రాజు, రజిత, రమ, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆర్థికసాయం



నవతెలంగాణ -తాడ్వాయి

తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు పురుషోత్తం నారాయణ తమ్ముడు పురుషోత్తం సుధాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పరామర్శించి రూ. 10వేల ఆర్థిక సహాయం అందించారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, తాడ్వాయి తాజా మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, సింగిల్ విండో డైరెక్టర్లు యానాల సిద్ధి రెడ్డి, యాషాడ మల్లయ్య, కోరగట్ల జగన్, పీరీల శ్రావణ్, పురుషోత్తం నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనసంద్రంగా కాళేశ్వర క్షేత్రం





నవతెలంగాణ-కాళేశ్వరం

శ్రీ రామనవమి పురస్కరించుకొని కాళేశ్వరం లోని శ్రీ సీతారామలయంలో రాములోరి వివాహ వేడుక కన్నుల పండువగా జరిగింది. వేలాదిగా తరలి వచ్చిన హనుమాన్ మాల ధారణలతో ముక్కంటి సన్నిది కిక్కిరిసిపోయింది. కాళేశ్వరంలోని శ్రీ సీతారామాలయంలో ఆదివారం సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వ హణాధికారి మహేష్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణం ను వేద పండితుల రామాచార్యులు, పణింద్రశర్మ, కృష్ణమూర్తిశర్మ, పవన్‌శర్మతోపాటు 11 మంది వేద పండితుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం కలుషం, కొబ్బరి కాయ వేలం పాట వేయగా కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు లేతకారి రాజబాబు రూ. 7116కు దక్కించుకున్నారు. వేడుకలను చూసేందుకు మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్ రాష్ట్రలనుంచే గాక తెలంగాణ నుండి జిల్లా నుంచి వరంగల్, కరీంనగర్, పెద్దపల్లి, హైదరాబాదు తదితర జిల్లాలనుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. కల్యాణం టికెట్ తీసుకొని కల్యాణంలో కూర్చున్న దంపతులకు ఈవో మహేష్, అర్చకులు, వేదపండితుల ఆశీర్వచనం చేశారు. ఈవో శాలువతో సన్మానించి లడ్డూ ప్రసాదం అందజేశారు. అనంతరం ఆలయంలో సహపంక్తి భోజనలు చేసి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు కామిడి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
సోమవారం ఏప్రిల్ 07, 2025 www.navatelangana.com

మృతుల కుటుంబాలకు చేయూత

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో ఇటీవల గాదరి దుర్గాప్రసాద్ మరణించగా ఆకుటుంబాన్ని, ఆదివారం "ప్యాట రవి పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. అదేవిధంగా అనారోగ్యంతో మరణించిన ఎదునూరి రమేష్ కుటుంబాన్ని, కూడా "ప్యాట రవి పరామర్శించి, 50 కేజీల బియ్యం అందజేసి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారితోపాటు మాజీ ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, ఎదునూరి వీరన్న, కారంపూరి చంద్రయ్య, బంద్రు సత్తయ్య, బోయిని స్వామి, బోయిని రమేష్, కుంటి రాంచందర్, గట్టగల్ల సంజీవ, గట్టగల్ల రాములు, టంగుటూరి నర్సయ్య, గట్టగల్ల మల్లయ్య, గట్టగల్ల యాదగిరి, మేడ తిరుమలి, ముత్యాల జహంగీర్, జగిల్లాపురం ఉప్పలయ్య, బోయిని లక్ష్మణ్, బోయిని సాయి, బోయిని శివకృష్ణ, గంగదేవి క్రాంతి, బర్రె మల్లేష్, ప్యాట రాజు, నక్క యాకన్న, నక్క వంశీ, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా శ్రీరామ నవమి వేడుకలు

- పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



శ్రీసీతారాముల కళ్యాణం కన్నులపండువగా ఆదివారం జరిగింది. మండలంలోని తాటికొండ చిల్పూర్ మండలం నష్కల్ గ్రామంలో సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ వేడుకలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈసీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించి వేద మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించిన సీతారాముల కల్యాణ వేడుకను తిలకించి, సీతా సమేతుడైన శ్రీ రామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. నియోజక వర్గ వ్యాప్తంగా భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్‌రెడ్డి, చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, సీనియర్ నాయకులు రూరల్ రైస్ మిల్లర్ల రాష్ట్ర ఉపాధ్యక్షులు బెలిదె వెంకన్న, రాపోలు మధుసూదన్ రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

- కన్నుల పండువగా కల్యాణ మహోత్సవం
- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కడియం

నవతెలంగాణ-లింగాలఘనపురం



శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని నవాబ్ పేట, జీడికల్, గ్రామాలలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాల్లో ఆదివారం నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకలలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించిన సీతారాముల కల్యాణ వేడుకను తిలకించారు. సీతా సమేతుడైన శ్రీ రామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. సీతారాముల కళ్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈకార్యక్రమాలలో ఆలయ కమిటీ చైర్మన్ మూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ వైస్ చైర్మన్ శివకుమార్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు గణపతి, కృష్ణ, భాస్కర్, నాగేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, సంపత్, అనిల్, ఆలయ అర్చకులు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో.. శ్రీరామనవమి వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి



శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో గల పాటి మీది ఆంజనేయస్వామి ఆలయంలో ఆలయ అర్చకుడు గంగు రఘు ఆధ్వర్యంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. మండల కేంద్రంలో గల శైవ క్షేత్రం శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని ఆలయ ఉప ప్రధాన అర్చకులు డీవీఆర్ శర్మ ఆలయ అర్చకులు దేవగిరి అనిల్ శర్మ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కళ్యాణ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ పాలకుర్తి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా టూరిజం ప్యాకేజీలుగా అభివృద్ధి చేసి ఆలయాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పర్యాటక పనులను పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మండల నాయకులు దొంతమల్ల గణేష్, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వామివార్ల కళ్యాణానికి పుస్తె మెట్టెలు అందజేసిన గుడి వంశీధర్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని వనపర్తి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి గ్రామస్తుల ఆహ్వాన మేరకు లింగాల గణపురం మాజీ జడ్పీటీసీ సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి ఆదివారం హాజరై స్వామివార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవానికి పుస్తె మట్టెలు అందజేశారు. వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, జిల్లా బీసీ సెల్ విభాగం అధ్యక్షులు లోక్కుట్ల ప్రవీణ్, మాజీ జడ్పీటీసీ సభ్యులు పోకల శంకరయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు వంచ ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఉంగరాల శ్రీధర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు గోలి రాజు రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, కాటం కుమార్, బుషిగంపల అంజనేయులు, బత్తిని అశోక్, చిటకోరు సంపత్ , గొరిగే రాజు, దేవరాయ రాజు, గండి సుభేష్, దామెర నవీన్ తదితరులు ఉన్నారు.

పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షునిగా మస్రం రవీందర్ ఎన్నిక

నవతెలంగాణ-కొడకండ్ల



పద్మశాలి నూతన కార్యవర్గం అధ్యక్ష ఎన్నిక ఓటింగ్ పద్ధతి నిర్వహించగా రవీందర్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. మొత్తం మండల కేంద్రంలో 264 మంది పద్మశాలి సంఘంలో సభ్యత్వం ఉండగా అధ్యక్ష ఎన్నిక సంఘం పరిధిలో కాకుండా పార్టీలపరంగా పోవడంతో అధ్యక్ష ఎన్నిక అనివార్యం కావడంతో ఓటింగ్ పద్ధతి నిర్వహించారు. సంఘంలో 264 ఓట్లు ఉండగా అధ్యక్ష పీఠం కోసం పసునూరి నవీన్, రవీందర్‌లు పోటీ పడడంతో ఎన్నిక అనివార్యం కాగా వీరికి ఓటింగ్ పద్ధతి నిర్వహించగా 217 ఓట్లు పోల్ కాగా రవీందర్‌కు 114, నవీన్‌కు 101 ఓట్లు పోలయ్యాయి. 13 ఓట్లతో రవీందర్ పద్మశాలి అధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకున్నారు.

గౌడ సంఘం భవనానికి కుర్చీలు అందజేత

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల కేంద్రంలో లింగాల ఘణపురం గౌడ సంఘం కార్యాలయంలోనికి 30 కుర్చీలను విరాళంగా ఆదివారం ప్యాట రవి అందజేసి తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. గౌడ సంఘం అధ్యక్షుడు బోయిని స్వామి మాట్లాడుతూ, "ప్యాట రవి సహాయం మా సంఘానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఇది కేవలం కుర్చీలు ఇవ్వడమే కాదు, ఒక మంచి మార్గాన్ని చూపిందని కొనియాడారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షులు బోయిని స్వామి, ఉపాధ్యక్షులు బెజ్జం అంజనేయులు, యూత్ అధ్యక్షులు ఎడ్ల యాకుబ్, మాజీ ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, ఎదునూరి వీరన్న, వీడీసీ అధ్యక్షులు బోయిని రమేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కుంటి రాంచందర్, అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గట్టగల్ల సంజీవ, గట్టగల్ల రాములు, టంగుటూరి నర్సయ్య, గట్టగల్ల మల్లయ్య, గట్టగల్ల యాదగిరి, మేడ తిరుమలి, బోయిని లక్ష్మణ్, బోయిని సాయి, బెజ్జం అశోక్, బోయిని శివకృష్ణ, రావుల యాదగిరి స్వామి, ఎడ్ల వసంత్, గడ్డం వెంకటేష్, బెజ్జం అంజనేయులు, గంగాదేవి క్రాంతి కుమార్, బోయిని శ్రీను, ఒడ్డి కుమార్, బెజ్జం మహేష్, బోయిని మహేష్, బోయిని సంపత్, గౌడ సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత అందరూ పాల్గొని రవి పై ప్రశంసలు కురిపించారు. సంఘం తరపున రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కమనీయం శ్రీసీతారాముల కళ్యాణం









- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి
- ఘనంగా శ్రీరామనవమి వేడుకలు సీతారాముల కళ్యాణానికి హాజరైన ఝాన్సీరెడ్డి
- రాములోరి కళ్యాణానికి తరలివచ్చిన వేలాది భక్తులు
- జనసంద్రంగా మారిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం

నవతెలంగాణ-పాలకుర్తి

శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం మండలంలోని వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కళ్యాణ మండపంలో సీతారాముల కళ్యాణం కమనీయం, రమణీయంగా జరిగింది. వాల్మీకి నడయాడిన నేల వల్మిడి (వాల్మీకాపురం) కొండపై ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీసీతారాముల కళ్యాణానికి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ అర్చకులు ఉత్సాహ విగ్రహాలను భాజా భజంత్రీలతో కల్యాణ మండపానికి తీసుకువచ్చారు. వల్మీడీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం, కళ్యాణ మండప ప్రాంగణం వేలాదిమంది భక్తులతో కిక్కిరిసింది. మరో భద్రాచలంగా పేరుగాంచిన వల్మిడి శ్రీసీతా రామచంద్రస్వామి ఆలయం జనసంద్రంగా మారింది. సీతారాముల కళ్యాణం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య పర్యవేక్షణలో పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు దూలం పవన్ కుమార్, మేకల లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్, సృజన్ కుమార్, రాజు, చెన్నకేశవులు, రామ్ చరణ్‌లతో పాటు 100 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీతారాముల కళ్యాణం అనంతరం ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ సీతారాముల కళ్యాణానికి హాజరైన వేలాదిమంది భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. మరో భద్రాచలంగా పర్యాటక కేంద్రంగా వల్మిడి సీతారామచంద్రస్వామి ఆలయం అభివృద్ధి చెందుతుందని, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. సీతారాముల కళ్యాణం అనంతరం ఆలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యే యశస్వినీరెడ్డితో పాటు అధికారులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న, పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావుడియా మంజుల, తహసీల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, ఆలయ ఇన్‌ఛార్జ్ ఈవో సల్వాది మోహన్ బాబు, ఆర్ఐ రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరాగాని కుమారస్వామిగౌడ్, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, జిల్లా మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండీ.మదర్, లావుడియా భాస్కర్, జిల్లా నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, గోనె మహేందర్ రెడ్డి, నీరటి చంద్రయ్య వాసూరి రవిలతోపాటు ఆలయ అర్చకులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా.. శ్రీరామనవమి వేడుకలు

శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో సీతారాముల కల్యాణ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని విసునూరులో గల శ్రీరమా సత్యనారాయణ స్వామి ఆలయంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. బమ్మెరలోగల శ్రీకోదండ రామాలయంలో, పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం తోపాటు చెన్నూరు, గూడూరు, దర్దేపల్లి గ్రామాల్లో సీతారాముల కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కార్మికుల ఉద్యమ వేగుచుక్క బీటీ రణదివే

- సీఐటీయూ జనగామ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్

నవతెలంగాణ-జనగామ







కార్మిక ఉద్యమ వేగుచుక్క స్వతంత్ర్య సమరయోధుడు కార్మిక పోరాటాల వారధి కార్మికు ఉద్యమాల దిక్సూచి కామ్రేడ్ బిటిఆర్ రణదీవే అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ అన్నారు. ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సీఐటీయూ అఖిలభారత వ్యవస్థాపక అధ్యక్షులు స్వతంత్ర సమర యోధుడు విద్యావంతుడు కామ్రేడ్ బీటీ ఆర్ 35వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు సీఐటీయూ జిల్లా కోశాధికారి అన్నబోయిన రాజు అధ్యక్షత వహించగా సుంచు విజేందర్ మాట్లాడుతూ సీఐటీయూ అఖిలభారత తొలి అధ్యక్షులుగా 1970లో ఎన్నికై జోలీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ 1079లో శ్రామిక మహిళా మహాసభలు నిర్వహించి శ్రామిక మహిళల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు నడిపి మహిళలు ఉద్యమాల్లోకి రావాలని వారిని ప్రోత్సహించిన గొప్ప నాయకుడు కామ్రేడ్ బీటీ ఆర్ అన్నారు. కులం వర్గం ఆస్తి సంబంధాలు అనే పుస్తకాన్ని కామ్రేడ్ బీటీఆర్ రచించాడన్నారు ఆనాటి పాలకులు అనేకసార్లు జైల్లో పెట్టిన జైల్లో ఉన్న ఖైదీల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించిన గొప్ప ఉద్యమకారుడని, ఆయన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, బీటీఆర్ ఉద్యమ స్ఫూర్తితో లేబర్ కోడ్‌ల రద్దు కోసం, సమాన పనికి సమాన వేతనం అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం కోసం కార్మికులు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద ప్రశాంత్ టవల్ కమిటీ సభ్యులు గంగరబోయిన మల్లేష్‌రాజ్, ఉపేందర్ శివరాత్రి రాజు, చీర శ్రీను, కనకచారి, శంకర్, మల్లేష్ మమత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్

కార్మికోద్యమ నేత బీటీరణదివే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక చట్టాల రద్దు కోసం ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు అన్నారు. ఆదివారం కార్మికోద్యమ నేత సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదీవే 35వ వర్ధంతిని సీఐటీయూ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీటీ రణదీవే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన వర్ధంతి సభ నీల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని, కార్మికులను సంఘటితం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు మే 24 సార్వత్రిక సమ్మె పిలుపునిస్తున్నాయని, కార్మిక వర్గం కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీటీ రణదివే స్ఫూర్తితో కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ మండల పట్టణ నాయకులు బోస్ రాజేంద్రప్రసాద్, గుర్రం లాజర్, కుంభం రాజు, పూర్ణచందర్, చిరంజీవి, అనిల్, ప్రమోద్, సారయ్య, గిరవేణి రాజు, వెంకటస్వామి, విజయ్, గజేందర్ బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్

కార్మికోద్యమ నేత, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదివే 35వ వర్ధంతి కార్యక్రమం సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం మండలకేంద్రంలో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో బీటీ రణదీవే చిత్రపటానికి పూలమాలలు వేసి సీఐటీయూ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఐటీయూ మండల నాయకులు కాట సుధాకర్ మాట్లాడుతూ రణదివే స్ఫూర్తితో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించేందుకు గాను కార్మికులను సంఘటితం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ హమాలి యూనియన్ మండల నాయకులు నల్ల తీగల శ్రీను, సాకి నర్సింగం, కుల్ల రామచంద్రు, మామిళ్ళ మల్లయ్య, నీలం సురేష్, తాటికాయల యాదగిరి, కుల్ల సురేందర్, ఎం.యాకయ్య ఎస్.సారయ్య, తోట నరసింగం, ఎం.కుమార్, ఎస్.లక్ష్మి, యాతం సోమయ్య, బాల బోయిన కుమార్, జి.సమ్మయ్య, పి.కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వల్మిడి ఆలయం వద్ద అపశృతి..!











- అన్నదానం వద్ద సుడిగాలితో కూలిన పెండల్స్ (టెంట్)
- పలువురికి బలమైన గాయాలు

నవతెలంగాణ-పాలకుర్తి

శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం మండలంలోని వల్మీడీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకలకు హాజరైన భక్తులకు అన్నదానం కోసం ఏర్పాటు చేసిన ప్రదేశంలో అపశృతి నెలకొంది. అన్నదానం కోసం ఏర్పాటుచేసిన పెండల్స్ (టెంట్) ఒక్కసారిగా బలంగా సుడిగాలి రావడంతో ఇనుప బొంగులతో ఏర్పాటు చేసిన పెండల్స్ కూలడంతో అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు గాయాలయ్యాయి. మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన మారబోయిన మనుశ్రీ, వల్మీడీ గ్రామానికి చెందిన వాసూరి మారమ్మ, కొడకండ్ల మండలం గంట్లకుంటకు చెందిన పాయిత సంధ్యలకు తలకు బలమైన గాయాలు కావడంతో రక్తస్రావం జరిగింది. వీరితోపాటు మరి కొంతమంది భక్తులకు గాయాలయ్యాయి. గాయాలైన బాధితులను ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ప్రాథమిక చికిత్స నిర్వహించారు. సుడిగాలితో ఒకే వైపు ఉన్న పెండల్స్ కూలడంతో సుమారు పదిమందికి గాయాలు కావడం, అన్నదానంలో పాల్గొన్న వందలాది భక్తులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఆలయ నిర్వహకులు ఊపిరి పీల్చుకున్నారు. మిగతా పెండల్స్ కూలకుండ భక్తులు నివారణ చర్యలు చేపట్టారు. అన్నదాన కార్యక్రమంలో భక్తుల తాకిడి అధికంగా పెరగడంతో అదే సమయంలో సుడిగాలి రావడం ప్రమాదానికి దారితీసిందని పలువురు తెలిపారు. అన్నదానం కార్యక్రమం వద్ద పోలీసు బందోబస్తు ఉంటే సుడిగాలితో పెండల్స్ కూలిన ఘటనలో భక్తులకు ఎలాంటి గాయాలు అయ్యేవి కావని నిర్వాహకులు తెలిపారు. సుడిగాలితో పెండల్స్ ఒక్కసారిగా కూలడంతో బతుకు జీవుడా అంటూ భక్తులు అన్నం ప్లేట్లను వదిలేసి ఆహాకారాలతో ప్రాణాలను కాపాడుకునేందుకు పరుగులు తీశారు. వైద్య శిబిరంలో ఎలాంటి మంచాలు లేకపోవడంతో బాధితులను నేలపై పడుకోబెట్టి ప్రథమ చికిత్స నిర్వహించారు. సీతారాముల కళ్యాణానికి వేలాదిమంది భక్తులు హాజరు కావడంతో తాగునీరు అందకపోవడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం ఘాట్‌రోడ్ మార్గాన ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన కార్పెట్లపై వాహనాలను పార్కింగ్ చేయడంతో ఘాట్ రోడ్డు మార్గాన నడిచే భక్తులకు ఇబ్బందులు తప్పలేదు. ఘాట్ రోడ్డు మార్గాన ఏర్పాటుచేసిన కార్పెట్లను మెట్ల మార్గంలో ఏర్పాటు చేస్తే బాగుండేదని భక్తులు అభిప్రాయపడ్డారు. సీతారాముల కళ్యాణం సందర్భంగా ఆలయ అధికారులు నామమాత్రంగా మంత్రంగా ఏర్పాట్లను చేశారనే విమర్శలు వెల్లువెత్తాయి.

అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణం వేద పండితుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ వేడుకలను వీక్షించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-బచ్చన్నపేట

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టుకున్నట్లు ఎస్సై ఎస్కే. హమీద్ ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పెట్రోలింగ్‌లో భాగంగా మండలంలోని సదాశివపేట నుండి ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను గుర్తించి పట్టుకున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని దాచేపల్లి నరసింహారావుకు చెందిన ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరి వెంట సిబ్బంది ఉన్నారు.

మజ్జిగ వడపప్పు పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని జీడికల్ శ్రీ వీరాచల జీడికంటి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా విచ్చేసిన భక్తజనులందరికీ వాసవి క్లబ్ లింగాల గణపురం ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ , వడపప్పు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ దారం అశోక్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ లింగాల గణపురం అధ్యక్షులు గోడిశాల శివరామకృష్ణ, ప్రధాన కార్యదర్శి దేవునూరి వెంకటరమణ, కోశాధికారి గాదె రమేశ్, క్లబ్ సభ్యులు కోడితాల శేఖర్, బేలిదే శ్రీధర్, బేలిదే శ్రీనివాస్, వల్లాల శ్రీధర్, దేవునూరి మహేష్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
సోమవారం | ఏప్రిల్ 07, 2025 | www.navatelangana.com

శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని రామచంద్రాపురం (గుమ్ముడూర్) వద్దగల శ్రీసీతారామ కళ్యాణ మహోత్సవంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, రాహుల్, గుజ్జ వెంకన్న, పోతు రాజు, శ్రీ సీతారామచంద్రస్వామి ట్రస్ట్ అధ్యక్షులు సోమా రాంబాబు, కార్యదర్శి కొణతం మధుసూదన్‌రెడ్డి, కోశాధికారి శ్రీరంగం శోభన్ బాబు, కాట భాస్కర్, హరినాయక్, తదితరులు పాల్గొన్నారు.

మణికంఠ ట్రాక్టర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక..

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



మండలం లోని చెర్లపాలెం గ్రామంలోని మణికంఠ ట్రాక్టర్స్ యూనియన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా కొత్త శ్రీధర్ రెడ్డి, ఎక్కడి వాసు రెడ్డి, జున్నుగ అనంతరెడ్డి, నూతన అధ్యక్షుడిగా సముద్రాల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా గజ్జి యాకన్న, కోశాధికారిగా కట్ల మునీందర్, ఉపాధ్యక్షుడిగా గజ్జి మహేష్, సహాయ కార్యదర్శిగా చీకటి అజయ్, గౌరవ సలహాదారులుగా అనుమాండ్ల యాకూబ్ రెడ్డి, సముద్రాల వెంకన్న, పులుగుజ్జ ఉప్పలయ్య, కార్యవర్గ సభ్యులుగా రామ్మోహన్ రెడ్డి, ఎద్దు ఐలయ్య, సంతోష్, యాకయ్య, నవీన్, సైదులు, గౌస్, సతీష్, మధుసూదన్ రెడ్డి, శివ యాకయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల వెంకన్న, గజ్జి యాకన్నలు మాట్లాడుతూ మణికంఠ ట్రాక్టర్స్ యూనియన్ సభ్యులకు ఎలాంటి సమస్య వచ్చినా ప్రతిక్షణం అందుబాటులో ఉంటూ ఆసమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా మమ్ములను ఎన్నుకోవడానికి సహకరించిన కమిటీ మెంబర్లకు ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.



దెబ్బ తిన్న పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన ఆకాల వర్షం, ఈదురు గాలులకు చేతికొచ్చిన పంటలు నేలమట్టమయ్యాయని, రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో శెట్టి వెంకన్నమాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పర్యావరణంలో జరుగుతున్న మార్పుల వలన వర్షాకాలం, యాసంగి పంటలు అతివృష్టి, అనావృష్టి వల్ల దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టాలను చవి చూస్తున్నాంన్నారు. అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వర్షానికి జిల్లాలో ఇప్పటికే కోతకు వచ్చి కల్లాలలో నిలిచిపోయిన వరి, మిర్చి, మొక్క జొన్న పంటలు నీటి పాలయ్యాయన్నారు. రైతులు సర్వస్వం కోల్పోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని, మిర్చి, మొక్కజోన్న,పంటలను వెంటనే ప్రభుత్వమే నాఫెడ్, మార్క్‌ఫెడ్ సంస్థల ద్వారా కొనుగోలు చేయాలని కోరారు. నష్టపోయిన పంటలకు మిర్చికి క్వింటాకు రూ.25 వేలు, వరి, మొక్క జొన్నలకు క్వింటాకు రూ.30 వేలు చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చే నష్ట పరిహారం విషయంలో నిబంధనలను సడలించాలన్నారు. ఈదురు గాలులకు మామిడి కాయలు నేలరాలాయని, మామిడితోటలకు కూడా పరిహారం ఇవ్వాలని జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈసమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శులు మార్తినేని పాపారావు, నల్లపు సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బవెంకట రెడ్డి, కొత్త వెంకటరెడ్డిలు పాల్గొన్నారు.

గిరిజన కమిషనర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి

- గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కిషన్‌నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



పెండింగ్‌లో ఉన్న 219 కోట్ల ట్రైకార్ రుణాలివ్వాలని ఏప్రిల్ 7న చలో గిరిజన సంక్షేమ భవన్ ముట్టడిని జయప్రదం చేయాలని జరిగిన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కిషన్ నాయక్ కోరారు. ఆదివారం కురవిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రైకార్‌లో 2019-21 సంవత్సరాల్లో శాంక్షన్ అయి చెక్కులు సిద్ధంచేసి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు పడని లబ్దిదారులు ఏప్రిల్ 7న హైదరాబాద్‌లోని గిరిజన సంక్షేమ భవన్ ముందు జరిగే నిరసన కార్యక్రమానికి లబ్ధిదారులు తరలిరావాలని కిషన్ నాయక్ విజ్ఞప్తి చేశారు. రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పథకాన్ని రాష్ట్రప్రభుత్వం హడావుడిగా ప్రారంభించడం వలన ట్రై కార్ సంస్థ పూర్తిగా నిర్వీర్యమవుతుందనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం ట్రైకార్ సంస్థ ద్వారా 2019-2021 సంవత్సరాల్లో గిరిజన యువతీ యువకుల నుండి వేలాది దరఖాస్తులను స్వీకరించి అందులో నుండి 30 వేల మందికి రుణాలను మంజూరు చేస్తూ లబ్దిదారులుగా గుర్తించిందన్నారు. వీరి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడానికి రూ.219 కోట్ల చెక్కులను రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామని హామీ ఇవ్వడంతో లబ్దిదారులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు.



బ్రాహ్మణపల్లిలో.. వైభవంగా రాములోరి కళ్యాణం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా కొనసాగింది. గ్రామ ంలోని హనుమాన్ ఆలయ ఆవరణలో నిర్వహించిన రాము లోరి కళ్యాణాన్ని ప్రజలందరూ తరలివచ్చి కనులారా వీక్షించి తన్మయత్వం పొందారు. ఆలయ ఆవరణలో అద్భుతమైన పెళ్లి మండపంలో సాగిన సీతారామ కళ్యాణ ఘట్టాన్ని పూజారులు మంత్రోచ్చారణల మధ్య కొనసాగించి, ప్రజలకు మంచి సందేశం అందించారు. ఈవేడుకలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. రాజకీయాలకతీతంగా ప్రజలంతా కలిసిమెలిసి రాములవారి కళ్యాణ ఘట్టాన్ని అద్భుతంగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా బుడిగ సతీష్ గౌడ్-మానస దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు పుల్లూరి మల్లయ్య, పూనం యాకయ్య, ముత్యం శ్రీనివాస్, బుడిగే సతీష్, సమ్మెట శ్రీనివాస్, జున్నూరి వెంకన్న, పబ్బోజు ఏకాచారి, బత్తుల రామన్న, భూపతి శ్రీనివాస్, బత్తుల రమేష్, దోసపాటి శ్రీనివాస్, అమ్మ రాజు భాస్కర్, గోపగాని రవి, దోసపాటి మహేష్, మెరుగు మధు, మేరెడ్డి సురేందర్, పుల్లూరి రాజు, గోపగాని అశోక్, కామగాని యాకయ్య, దొణికెల రామచంద్రు, పూనం వీరస్వామి, ధారావత్ కీర్యా, భాదావత్ వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

నవతెలంగాణ-బయ్యారం:



శ్రీరామ నవమి వేడుకలు ఆదివారం మండలంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. మండలంలోని ఆలయాల్లో సీతారాముల కల్యాణాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఘట్టాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చారు. మండల కేంద్రంలోని శ్రీకోదండ రామస్వామి ఆలయంతో పాటూ, మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో రామాలయాల్లో, ఆంజనేయస్వామి ఆలయాల్లో శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుంచే ఈవేడుకల్లో పాల్గొనేందుకు మండల పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి క్యూ కట్టారు. ఆలయంలోని సీతారామ స్వాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, కళ్యాణ మహోత్సవ ం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. కళ్యాణోత్సవానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

ప్రజలు బాగుపడాలంటే బిజెపి, బీఆర్ఎస్ పార్టీలను బొంద పెట్టాలి..

- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్రలో విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్

నవతెలంగాణ-మరిపెడ







ప్రజలు బాగుపడాలంటే బిజెపి, బీఆర్ఎస్ పార్టీలను బొంద పెట్టాలని అప్పుడే ప్రజలకు పూర్తిగా ప్రజాస్వామ్యం పరిరక్షణలో ఉంటుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర లో భాగంగా మండలంలోని ఆనేపురం, నీలికుర్తి గ్రామాలలో ఆదివారం ఆయన పర్యటించారు. ఈసందర్భంగా జరిగిన సభలో రామచంద్రునాయక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని, దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని గంటాపరంగా చెప్పారు. ఎఐసీసీ పిలుపులో భాగంగా పెద్దలు రాహుల్ గాంధీ, కర్గే ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామాలలో జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ యాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. మహాత్మా గాంధీ, బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలను చేత బూని జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ నినాదాలు, ప్రతిజ్ఞ చేశారు. అనంతరం యాత్ర ప్రాముఖ్యతనువివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం నేడు విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటుదన్నారు. గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తూ బిజెపి రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని నరేంద్ర మోడీ కేసీఆర్‌లు ఎన్ని కుట్రలు చేసినా దానిని కాంగ్రెస్ పార్టీ తిప్పి కొట్టిందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బదీస్తూ ప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నదని, రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యం వ్యవస్థను కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయల్సిన కేంద్ర ప్రభుత్వం నేడు వ్యవస్థను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరస్తున్నారని ఆరోపించారు. దేశ ప్రజలకు సమాన హక్కులు, సమాన న్యాయం కల్పించాలన్నారు. మన దేశ భవిష్యత్తు కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాధాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు ప్రజలను, కార్యకర్తలను కోరారు. రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని వివరించారు. ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ.500 రూపాయలకే గ్యాస్ సబ్సిడీ, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యం అమ్మిన రైతులకు బోనస్, ఉపాధి కూలీలకు ఆత్మీయ భరోసా, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు 40 శాతం బిల్లుల పెంపు, పేదలందరికీ సన్న బియ్యం, తదితర పథకాలను ప్రజలకు అమలు చేయడం జరిగిందని వివరించారు. ఎన్ని చేస్తున్న బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని వారి బుకాయింపు మాటలను ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజలలోకి విస్తృతంగా సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.

పశువుల పాకకు శంకుస్థాపన..

ఆనేపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద లక్ష రూపాయలతో నిర్మిస్తున్న పశువుల పాకకు ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే రామ చంద్రునాయక్ శంకుస్థాపన చేశారు. ఈ పనులను త్వరగా పూర్తి చేసి రైతులకు పశువుల పాకలో అందుబాటులోకి తేవాలని అధికారులకు ఆయన ఆదేశించారు.

ఎస్సారెస్పీ పెండింగ్ కాలువలను పూర్తి చేద్దాం..

చెరువులో నీళ్ల లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని గ్రామ పార్టీకి చెందిన నాయకులు యాకన్న, రామ చంద్రునాయక్ దృష్టికి తీసుకురాగా ఆయన ఈవిధంగా స్పందించారు. ఈసందర్భంగా విప్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ గిరిపురం, బురహాన్ పురం గ్రామాల మధ్య పెండింగ్‌లో ఉన్న ఎస్సారెస్పీ కాలువలను పూర్తి చేస్తామన్నారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి నెల రోజులలో మరమ్మతులు చేపడుతామని రైతులకు హామీ ఇచ్చారు.

స్కూల్ బిల్డింగ్ పెండింగ్ బిల్లుపై అధికారులకు చెప్తా...

పేద విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు యాకయ్య డబ్బులు ఖర్చు పెట్టి తోడ్పాటు అందివ్వడం హర్షణీయమన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన పాఠశాలకు రావలసిన బిల్లులపై జిల్లా విద్యాశాఖ అధికారితో మాట్లాడి బిల్లులు వచ్చే విధంగా కృషి చేస్తానని గ్రామస్తులకు ఆయన హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవినాయక్, జిల్లా మైనార్టీ సెల్ నాయకులు అఫ్జల్, డోర్నకల్, సీరోల్, కురవి మండలాల ఇన్‌ఛార్జ్ కాలం రవీందర్ రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు తాజోద్దీన్, మాజీ సర్పంచ్ దామర్ల వీరన్న, సీనియర్ నాయకులు గుండగాని వెంకన్న, మక్బుల్, గౌతమ్, జాతీయ గ్రామీణ ఉపాధి అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి భీమ్లానాయక్, పంచాయతీ కార్యదర్శి గుగులోతు రామోజీ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కనులపండుగగా రాములోరి కల్యాణం..

- వేడుకలకు హాజరైన విప్ రామచంద్రునాయక్-ప్రమీల దంపతులు

నవతెలంగాణ -మరిపెడ



శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆదివారం కన్నుల పండుగగా జరిగింది. మండలంలోని మరిపెడ (బంగ్లా), గుండెపూడి, ఎడ్జర్ల, ఎల్లంపేట, మరిపెడ (బంగ్లా) పట్టణంలోని శ్రీ సీతారాముల స్వామి ఆలయంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, సీతారామాంజనేయ ఆలయ శాశ్వత చైర్మన్ రామసహాయం సురేందర్ రెడ్డితో కలిసి కల్యాణ వేడుకల్లో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్-ప్రమీల దంపతులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దంపతులు ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కల్యాణాన్ని వీక్షించి భక్తులందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేసారు. ఆకల్యాణ రాముడి ఆశీస్సులతో డోర్నకల్ నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పానుగోతు రామ్‌లాల్, నూకల అభినవ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజోద్దీన్, కాలం రవీందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, పెద్దలు, ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.



డ్రైనేజీ నిర్మాణానికి కాలువ తవ్వారు.. నిర్లక్ష్యంగా వదిలేశారు..!

- వినతి పత్రం ఇచ్చి మూడు వారాలైనా పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-గార్ల:

మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో సుందరయ్య కాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఇటీవల సైడ్ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టి అసంపూర్తిగా వదిలేశారని సీపీఐ(ఎం) మండల నాయకులు వంగూరు పెద్ద వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి లు ఆవేదన వెలిబుచ్చారు. ఎస్సీ కాలనిలో అసంపూర్తిగా వదిలివేసిన గుంటను సీపీఐ(ఎం) గ్రామ శాఖ అధ్వర్యంలో ఆదివారం గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఎస్సీ కాలనీలో కొంతమేరకు సైడ్ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టి మట్టి పోయకుండా వదిలేశారని, సంబంధిత కాంట్రాక్టర్ ఎస్సీ కాలనీ ప్రధాన రోడ్డు వెంబడి సుమారు 30 మీటర్ల దూరం మేరకు జేసీబీ కాలువ తీసి నిర్లక్ష్యంగా వదిలివేయడంతో వృద్ధులు, చిన్నపిల్లలు, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులు మధ్యలో ఆపారని, సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి తీసిన గుంతల్లో డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేయాలని సంబంధిత ఏఈ, డీఈఈ ఎంపీడీవోలకు వినతిపత్రం అందించినప్పటికీ మూడు వారాల గడుస్తున్నా పట్టించుకున్న నాధుడే లేడని ఆవేదన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత జిల్లా అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తిచేసేలా తగిన చర్యలు తీసుకోవాలని, సైడ్ డ్రైనేజ్ నిర్మాణ నాణ్యతను పరిశీలించి బిల్లులు చెల్లించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి వంగూరి కొండయ్య, మాజీ ఎంపీటీసీ వంగూరి పద్మ, గ్రామ పెద్దలు, యువత నూనావత్ నరసింహ, వి.సురేష్, ఎం.కొండయ్య, ఇస్తారి, భిక్షం, భూక్య భద్రు, వి.శ్రీను, పుల్లయ్య తదితరులు ఉన్నారు.

బీటీ రణదివే ఆశయాలను కొనసాగిద్దాం..







- సీఐటీయూ పట్టణ కార్యదర్శి, కుమ్మరి కుంట్ల నాగన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

బీటీ రణదివే ఆశయాలను కొనసాగిద్దామని సీఐటీయూ పట్టణ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న అన్నారు. ఆదివారం సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బీటీ రణదేవ్ 35 వర్ధంతిని నిర్వహించారు. ఈవర్ధంతి సభకు ముఖ్య అతిథిగా కుమ్మరి కుంట్ల నాగన్న పాల్గొని మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం కార్మికులందరిని ఒక్క తాటి వేదికకు తేవడం కోసం సీఐటీయూ ఏర్పడిందన్నారు కార్మిక సంఘా ఏర్పాటులో జాతీయ అధ్యక్షుడు బీటీ రణదేవ్ ప్రధాన పాత్ర పోషించారన్నారు. మొదటగా సమాజంలో దోపిడీ వివక్షలకు వ్యతిరేకంగా బొంబాయి టెక్స్‌టైల్స్ కార్మికుల సమ్మె, ఇండియన్ తిరుగుబాటు సమ్మె, రైల్వే కార్మికుల పోరాటం, తెలంగాణ సాయుధ పోరాటానికి మద్దతు పోరాటాలలో ముఖ్య పాత్ర పోషించి పెట్టుబడి దారి వ్యవస్థ దోపిడీ వ్యవస్థనుండి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేశారన్నారు. పెట్టుబడిదారి సమాజానికి వ్యతిరేకంగా కార్మిక ప్రదేశాలలో కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకొని తమ హక్కులని సాధించుకోవడంలో కార్మికుల పక్షాన నిలబడిన కార్మిక నాయకుడు అని ఆయన కొనియాడారు. ఆయన స్థాపించిన సంఘ ఆశయాల కోసం కార్మికులందరూ కలిసికట్టుగా పనిచే యాలన్నారు. ఈకార్యక్రమంలో బోడ శంకర్, ఉపేందర్ శ్రీను, లక్ష్మి, ఉపేందర్, రాజు, మంతు శ్రీను, రమేష్, శ్రీకాంత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గార్ల:

జాతీయ స్థాయిలో కార్మిక వర్గ స్థాపనకు ఆద్యుడు, సీఐటీయూ ప్రధాన నాయకులు, కార్మిక పక్షపాతి బీటీ రణదివే నిరంతరం పేద ప్రజలు, కార్మికుల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వంగూరి రాములు అన్నారు. సీపీఐ(ఎం) జాతీయ మాజీ కార్యదర్శి, సీఐటీయూ జాతీయ నాయకులు బిటి రణదివే వర్ధంతి వేడుకలను ఆదివారం స్థానిక సివిల్ సప్లై గోడాన్ వద్ద సీపీఐ(ఎం), సీఐటీయూల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రణదివే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కందునూరి శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన వర్ధంతి సభలో వంగూరి రాములు మాట్లాడుతూ ముంబైలోని వస్త్ర పరిశ్రమ కార్మికుల గిరిని కామ్‌గార్ సమాఖ్య లోను, రైల్వే కార్మికుల పోరాటాలలో బీటీ రణదివే క్రియాశీలకంగా కృషి చేశారని చెప్పారు. 1946 ఫిబ్రవరిలో జరిగిన నౌకాదళ తిరుగుబాటుకు మద్దతుగా సార్వత్రిక సమ్మెను నిర్వహించడంలో బీటీ రణదివే ప్రధానపాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణలో భూ స్వాముల దోపిడీ, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా జరిగిన చారిత్రాత్మక పోరాటమైన, తెలంగాణ సాయుధ పోరాట కాలంలో సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న బీటీ రణదివే సాయుధ పోరాటానికి వెన్నుదన్నుగా నిలిచారని చెప్పారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు అంబటి వీరాస్వామి, సీపీఐ(ఎం), సీఐటీయూ నాయకులు వీపీ వెంకటేశ్వర్లు, ఎస్‌కే.మౌలానా, కె.రామకృష్ణ, వి.ఇస్తారి, సర్వయ్య, కోటయ్య, రాంబాబు, రమేష్, ముత్తయ్య, సాయి, లక్ష్మి, ఏసు,అంజీ, కార్మికులు తదితరులు ఉన్నారు.

తొర్రూర్:

కార్మిక ఉద్యమ నేత, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బిటి రణదీవే తన జీవితమంతా కార్మికుల హక్కుల కోసమే పోరాడిన మహోన్నత వ్యక్తి అని, వారి ఆశయ సాధన కోసం కార్మికులంతా సంఘటితంగా ఉద్యమించాలని సీఐటీయూ తొర్రూర్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం బీటీ రణదీవే 35వ వర్ధంతి సందర్భంగా తొర్రూర్ సీఐటీయూ కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ బీటీరణదివే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం కార్మికుల హక్కుల కోసం పోరాడిన మహనీయులు చూపిన బాటలో అసంఘటిత కార్మికులంతా ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని, పోరాటా లతోనే తమ హక్కులను సాధించుకోవడం సాధ్య పడుతుందన్నారు.

ఈకార్యక్రమంలో వెంకన్న, బొమ్మ నబోయిన కుమార్, రామ్కబుష్ణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం


నవతెలంగాణ-గార్ల:



శ్రీరామ నవమి వేడుకలను మండలంలోని పినిరెడ్డిగూడెం, గోపాలపురం, మద్దివంచ, రాంపురం, ముల్కనూరు, పోచారం, మర్రిగూడెం, పుల్లూరు, బుద్ధారం, శేరిపురం, సీతంపేట, సత్యానారాయణ పురం,పెద్ద కిష్టాపురం, చిన్న కిష్టాపురం, కోట్యానాయక్ తండా తదితర గ్రామాలతో పాటు మండల కేంద్రంలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా సీతారాముల విగ్రహాలకు, లక్ష్మణుడు, అంజనేయ స్వామి విగ్రహాలకు పట్టు వస్త్రాలు ధరించి వేదమంత్రాల నడుమ, భక్తులు కోలాహలాల మధ్యన మేళతాళాలతో సీతారామ దంపతుల విగ్రహాలకు కళ్యాణ మహోత్సవం కన్నులపండువగా జరిపారు. శ్రీరామ నవమి సందర్భంగా పలు గ్రామాలలో కళ్యాణ మండపాల వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.అనంతరం సీతారాముల దంపతుల విగ్రహాలను అయా గ్రామాల పురవీధులలో యువతీయువకుల నృత్యాలతో ఊరేగించారు. ఈకార్యక్రమాలలో గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు, యువతీయువకులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా శ్రీసీతారాముల కళ్యాణం

నవతెలంగాణ-పెద్దవంగర:



శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. భారీగా తరలివచ్చిన భక్తుల సాక్షిగా అర్చకులు సీతారాముల కల్యాణం జరిపించారు. ఆదివారం మండలంలోని చిట్యాల, ఉప్పెరగూడెం, పెద్దవంగర, గంట్లకుంట గ్రామాల్లోని ఆలయాల్లో ఏర్పాటు చేసిన కల్యాణ మండపాల్లో సీతారాముల విగ్రహాలను అందంగా ముస్తాబు చేసి.. రాముల వారితో సీత మెడలో తాళి కట్టించారు. ఈ కమనీయమైన వేడుకను చూసి భక్తులు తరించిపోయరు. పలు జంటలు కళ్యాణంలో కూర్చుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముల కళ్యాణం అనంతరం పలు ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ వేడుకలకు మండల నాయకులు రామచంద్రయ్య శర్మ, ఈదురు ఐలయ్య, దుంపల కుమారస్వామి, దుంపల జమున సమ్మయ్య, వేముల వెంకన్న, దీపికా సోమ నరసింహారెడ్డి, శ్రీరాం సంజయ్ కుమార్, శ్యామ్ సుందర్ రెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి, బైన మేనక నవీన్, గజ్జెల కళ్యాణి శోభన్ బాబు, ఎండీ.షర్ఫోద్దీన్, అనపురం మానస కృపాకర్, స్వామి, రాజు, వినోద్, కిషోర్, సందీప్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

బన్నాలి, ప్రశాలిలకు సంక్రాంతి స్వర్ణ నంది పురస్కారం ప్రధానం

నవతెలంగాణ- తొర్రూర్



భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన సంక్రాంతి స్వర్ణ నంది పురస్కార వేడుక కార్యక్రమంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలో తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన బేడ బుడగ జంగాల ఆలిఇండియా ప్రధాన కార్యదర్శి, దళిత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ తూర్పాటి పాండు మనవరాలు తూర్పాటి కీర్తి కిరీటాలు చిన్నారులు తూర్పాటి బన్నాలి, కిన్నెర ప్రశాలి ప్రతిభా పాటవాలను గుర్తించి సంక్రాంతి స్వర్ణ నంది పురస్కారాన్ని అందించి సత్కరించినట్లు భారత్ ఆర్ట్ అకాడమీ ఫౌండర్ లలితారావు ఆదివారం తెలిపారు. బేడ బుడగ జంగాల ప్రతినిధులు పలువురు అభినందనలు తెలిపారు.

జర్నలిస్టు కుటుంబానికి సురేష్ పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర:



మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు కందుల శ్రీశైలం తండ్రి సోమయ్య (79) శనివారం వృద్ధాప్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సోమయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, ఏఎంసీ డైరెక్టర్ ముత్యాల పూర్ణచందర్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ.జాను, గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దల ఉప్పలయ్య, బోనగిరి లింగమూర్తి, సంజీవరావు, సుంకరి అంజయ్య, ముద్దసాని రవి తదితరులు ఉన్నారు.

కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

కళ్యాణం జరిపించిన సింగరేణి జీఎం, డీఎస్పి దంపతులు



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ రామాలయంలో ఆదివారం సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులు సీతా రాములకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలు ఉచ్చరిస్తూ, వ్యాఖ్యానం చేస్తుండగా సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి దంపతులు, డీఎస్పీ సంపత్ రావు దంపతులు వివాహ తంతును పూర్తి చేశారు. అధిక సంఖ్యలో భక్తులు కల్యాణానికి హాజరై తన్మయత్వం పొందారు. అనంతరం భక్తులకు ఆలయ ప్రాంగణంలో తీర్థ, ప్రసాదాలతో పాటు బెల్లం పానకం, మజ్జిగ పంపిణీ చేశారు.

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం కుదురుపల్లి ఎడపల్లి,గ్రామాల్లో ఆదివారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి అక్బర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రవెల్లి విలాస్‌రావు, అధ్యక్షులు కోట రాజబాబు, పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరు పతిరెడ్డి, మాజీ ఎంపీపీ రాణిబాయ్, శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెగాని అశోక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాజబాబు, మాజీ సర్పంచ్ స మ్మయ్య, గుడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కటకం అశోక్, వామన్‌రావు, శివరాజు, ఓబీసీ మండల అధ్యక్షుడు పోల్ మొండయ్య, మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి శం కర్, సమ్మయ్య రాజమౌళి, గ్రామశాఖ అధ్యక్షులు సమ్మిరెడ్డి పాల్గొని గ్రామం లో పాదయాత్ర నిర్వహించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు, బీసీ సెల్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, ఎస్టీ సెల్ నాయకు లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితురులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా...



నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం సీతారాముల కల్యాణాన్ని వీహెచ్ పీ ఆధ్వర్యంలో కన్నుల పండు వగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వడపప్పు, పానకం పంపిణీ చేశారు. అలాగే సూరారం శివాలయంలో, అంబటిపల్లి అమరేశ్వరా లయంలో, ఎల్కేశ్వరంలో సీతారామ కళ్యాణం, బెగులూరు, అన్నారం, కుదు రుపల్లి ఆలయంలోనూ శ్రీరామనవమి వేడుకలు జరిగాయి.

చలివేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-మహదేవపూర్

శ్రీ మందరగిరి వేంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బి రాజిరెడ్డి, టీచర్స్ ప్రభాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి విద్యార్థులు కలిసి చలివేంద్రం ఏర్పాటు చేశారు. పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి హాజరై చలివేద్రం ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో సేవా దృక్పథం పెంపొందించే కార్యక్రమం నిర్వ హించడం శు భపరిణామం అన్నారు. ఎస్‌ఐ పవన్ కుమార్ హాజరై మాట్లా డుతూ.. విద్యార్థుల్లో సేవా దృక్పథం చిన్నతనం నుంచే అలవాటు చేయాలని అన్నారు. పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి వారి ప్లాంట్ నుండి చల్లని తాగునీరు అందించగా అంబటిపల్లి శ్రీ సాయిరాం టెంట్ హౌస్ వారు ఉచి తంగా టెంట్ వేసారు. ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, మధు, అన్కరి ప్రభా కర్, దేవేందర్ పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

మహదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి టెంపుల్ వద్ద శ్రీరాముని కళ్యాణానికి వచ్చే భక్తుల కోసం ప్రొఫెసర్ జయ శంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై చలివేం ద్రాన్ని ప్రారంభించారు. అలాగే దేవస్థానం అర్చకులు తిరునగిరి నవీన్ ఆచా ర్యులు, ఆలయ సిబ్బంది, చింతల వెంకటేశ్వర్లు, అవినాష్, చింతకింది రాజు, చేకూర్తి సందీప్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి పాలకమండలి కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహదేవపూర్

మహాముత్తారం మండలం బోర్లగూడెంలో బాలాజీ వెంకటేశ్వరస్వామి దేవాలయల నిర్మాణం కోసం పాలకమండలిని ఎన్నుకున్నారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు. గౌరవ అధ్యక్షులుగా హట్కల్ శ్రీ రామ్ నాయక్, చైర్మన్‌గా జీఅజ్మీరా పూల్ సింగ్‌నాయక్, ఉపాధ్యక్షులుగా బానోత్ రాజు నా యక్, లావుడియా రాంసింగ్, అజ్మీరా డాకునాయక్, భూక్య రాజేందర్, మా లోత్ నవరాసి, ప్రధాన కార్యదర్శిగా ముక్లోత్ సితూ నాయక్, కార్యదర్శులుగా అజ్మీరా దరంసింగ్, జర్పుల విజయ్, లావుడియా బీకోజి, లావుడియా రాజారాం, భూక్య బాలు, అజ్మీర రాజు నాయక్, కోశాధికా రులుగా హట్కర్ రవి, భూక్యా రాంలాల్‌నాయక్, ప్రచార కార్యదర్శులుగా భూక్యా దేవ్ సింగ్, లావుడియా రమేష్, ధరమ్ సోత్ భాస్కర్, పాడియా సంతోష్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం





నవతెలంగాణ- ములుగు

జిల్లాలోని ములుగు మండలం జాగారం గ్రా మంలో శ్రీ రామ నవమిని పురస్కరించుకొని ఉత్సవ క మిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతా రాముల కళ్యాణం అంగరం గ వైభవంగా వేద పండితులు, అర్చకులు శ్రీ పానుగంటి రాజయ్య చారి మధ్య సీతారాముల కళ్యాణాన్ని వైభ వంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం ఉత్సవ కమిటీ గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం సీతారాములను భాజా భజంత్రులతో బ్యాండు వైద్యలను దేవతలను భారీగా ఊరేగింపు నిర్వ హించారు భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించారు. గండ్రత్ దామోదర్, మామిడిశెట్టి రమేష్, మంతుర్తి కుమార్, ఈర్ల చేరాలు, మూదం వేణు, మంచోజు లింగా చారి, గండ్రత్ ప్రవీణ్, గొర్రె రఘుపతి, యాద శ్రీనివాస్, ముధోన్ కుమార్, సిరంగి సుమన్, కొమ్రాజు వెంకన్న, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మహమ్మద్ గౌస్‌పల్లిలో....

మండలంలోని మహ్మద్ గౌస్ పల్లి గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ సేవాసమితిఆధ్వర్యంలో ఆది వారం రాములోరి కళ్యాణవేడుకలను ఘనంగా నిర్వహిం చారు. కళ్యాణ క్రతువును నిమ్మటూరు శ్రీనివాస్ శర్మ జరి పించగా, మేకల ప్రశాంత్ రాధిక ,పాలేపు కృష? ప్రవ ళిక దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు. అనంతరం మహా అన్నదానాన్ని విడియాల సుజిత్ రావు, అజయ్ రావు కుటుంబ సభ్యులు నిర్వహించారు. గ్రామపెద్దలు, కమిటీ సభ్యులు, బండారి రాజ్ కుమార్, తోటరాజు, కుడుతాల రమేష్, తరాల అవినాష్, దామరకొండరాజు, గండ్రత్ శ్రీధర్, గుర్రాల కృష్ణారెడ్డి, మెట్ల రాకేష్, గందే వంశీ, పుట్ట రాజేష్,చింపన్న మోహన్, గుర్రాల రజినికర్ రెడ్డి, శ్రీనివాస్, బాలకృష్ణ, సతీష్ పాల్గొన్నారు.

శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో...



నవతెలంగాణం- ఏటూరునాగారం ఐటీడీఏ :

ఏటూరునాగారం మండల కేంద్రంలో శ్రీ సీతారా మచంద్రస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు నాగేశ్వరావు శర్మతో పాటు వేద పండితులు ఎల్లాప్రగడ మణికంఠ శర్మ ప్రసన్న ముక్కామల వెంకటనారాయణశర్మ రాధాకృష్ణ శర్మ వేదమంత్రాలతో కళ్యాణాన్ని జరిపించారు. ముఖ్య అతిథులుగా మంత్రి సీతక్క ఓఎస్‌డి నూతి మదసూదన్, ఏఎస్పీ శివం ఉపా ధ్యాయ, సీఐ శ్రీనివాస్, ఎస్‌ఐ తాజుద్దీన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇరుసవడ్లవెంకన్న, ఆయా పార్టీలకు చెందిన నాయకులు పార్టీలకతీతంగా పాల్గొని కళ్యా ణాన్ని తిలకించారు. కళ్యాణం అనంతరం ఆలయ కమి టీ ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ అలువాల శ్రీని వాస్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను సమకూర్చారు. ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా ఎస్సై తాజుద్దీన్ సిబ్బందితో కలిసి భద్రత ఏర్పాట్లను చేపట్టారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

భారీగా తరలివచ్చిన ప్రజలు,

మహా అన్నదాన కార్యక్రమాలు







నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. రాముల వారి కల్యాణాన్ని తిలగించేందుకు పంభాపూర్, జగ్గారం, కా టాపూర్ గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. వేడుకల కో సం ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ ప్రాం గణమంతా రామనామ స్మరణతో మార్మోగింది. సీతారా ముల కళ్యాణం కోసం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆ లయాలకు తీసుకువచ్చారు. మధ్యాహ్నం సుమారు 12 గంటల ప్రాంతంలో ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కళ్యాణం జరిగింది. రామాలయం వ్యవస్థాపక అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్, ప్రభుత్వం ఉపాధ్యాయుడు చక్రవర్తుల శ్రీనివాస్, బీఆర్ఎస్ లీడర్ గండి రాజు గౌడ్ ల సహకా రంతో ఘనంగా నిర్వహించారు. రైస్ మిల్ ఓనర్ కడారి సమ్మిరెడ్డి దాత సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని లక్ష్మ య్య పల్నాటి సత్యం, చిట్టినేని శ్రీనివాస్, మద్దూరి రాములు, మేడిశెట్టి(అద్దాల) సమ్మయ్య, కునారపు చంద్రయ్య, మాజీ సర్పంచ్ మేడిశెట్టి నరసింహయ్య, పులి చిన్న నరసయ్య గౌడ్, మేడిశెట్టి ఆనందం, ఇందారపు లాలయ్య, దిడ్డి మోహ న్రావు, రంగు సత్యం, పల్నాటి నరసింహులు, మల్లికార్జున చారి, సాయిరి లక్ష్మీ నరసయ్య, దానక నర్సింగరావు, అమ తాచారి, రాజు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా వెంకటేశ్వర స్వామి

గోదాదేవి కళ్యాణం

నవతెలంగాణ-మహదేవపూర్

శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవాల యంలో ఆదివారం సాయ త్రం వెంకటేశ్వర స్వామి గోదాదేవి కళ్యాణం అంగరంగ వైభవంగా వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ప్రతి సంవత్సరం అన్ని ప్రాంతాలలో సీతారాముల కళ్యాణం నిర్వహిస్తుండగా కేవలం శ్రీరామనవమి సందర్భంగా వెంకటేశ్వర స్వామి గోదాదేవి కల్యాణం జరగడం విశేషం. ఈ కళ్యా ణోత్సవానికి భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో బిల్లా శ్రీనివాస్, దేవస్థానం పూజారి చిరునగిరి నవీన్ ఆచా ర్యులతోపాటు కళ్యాణ దాతలు ప్రముఖులు పాల్గొన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవధిని సంఘటన మహదేవపూర్ ఎస్సై పవన్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వ హించారు. అన్ని పార్టీల నాయకులు, అధికారులు, ప్రజాప్ర తినిధులు పాల్గొనగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



నవతెలంగాణ-మల్హర్‌రావు

పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల సరిహద్దుల్లో మానేరు ఒడ్డున ఉన్న 750-1323 మధ్య కాకతీయ రాజుల కాలంనాటి పురాతన చంద్రవెల్లి ఆలయాల్లో ఆదివారం ఆలయ చైర్మన్ ఇందారపు లక్ష్మీ, వైస్ చైర్మన్ చిలుక రాధిక ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం వేద పండితులచే అంగరంగవైభవంగా నిర్వహిం చారు. భూపాలపల్లి, పెద్దపల్లి రెండు జిల్లాల నుంచే కాకుండా చు ట్టు పక్కల గ్రామాల సందర్శకులు అధిక సంఖ్యలో తరలివచ్చా రు. ఎలాంటి అసౌకార్యాలు కలుగకుండా తాగునీరు, పులిహోరా ప్యాకెట్స్, స్వీట్స్ ఆలయ కమిటీ ఉచితంగా పంపిణీ చేసింది. రెండు జిల్లాల ప్రజలు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖ శాంతులతో ఉండాలని, పాడిపంటలు పండాలని ఆకాంక్షించారు. మండల కేంద్రమైన తాడిచెర్ల వేంకటేశ్వరస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. సందర్శకులకు ఉచిత భోజనం ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ

మహబూబాబాద్

సోమవారం | ఏప్రిల్ 07, 2025 | www.navatelangana.com

కులరహిత సమాజం కోసం పోరాడిన యోధుడు జగ్జీవన్‌రామ్

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్

నవతెలంగాణ-మరిపెడ



అంటరానితనాన్ని రూపుమాపాలని అణగారిన వర్గాల అభివృద్ధి కోసం, వెనుకబడిన షెడ్యూల్ కులాల ఉన్నతికి పోరాటాలు చేసి కులరహిత సమాజం కోసం కృషి చేసిన మహానేత బాబు జగజీవన్ రామ్ అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ అన్నారు. శనివారం రాత్రి కేవీపీఎస్ ఆధ్వర్యంలో గుండెపుడి గ్రామంలో వడ్లకొండ గంగరాజు అధ్యక్షతన బాబు జగజీవన్ రామ్ 118వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త బాబు జగజీవన్ రామ్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో వడ్లకొండ ఈరన్న, వడ్లకొండ మల్సూర్, వడ్లకొండ వీరాంజనేయులు, రాంపొంగు బాలరాజ్, రాంపొంగు రాజు, రాంపొంగు సురేష్, మిడతపల్లి రాజశేఖర్, వడ్లకొండ వెంకన్న, వడ్లకొండ రవి, ఎస్‌కే.షరీఫ్, అల్లి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదంలో గాయపడిన యువకుడికి రక్తదానం చేసిన యువత

- రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ద్వారా ఆరుగురు ఒకే సారి రక్తదానం

నవతెలంగాణ-గార్ల:

కురవి మండలం గుండ్రాతి మడుగుకు చెందిన కారం వినోద్ అనే యువకుడు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయ పడి తలకు తీవ్ర గాయంతో జిల్లా కేంద్రం లోని ధరణి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా బాధితుడు వినోద్‌కు సర్జరీ నిమిత్తం 5 యూనిట్ల రక్తం అవసరం పడుతుందని వైద్యులు చెప్పగా మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ కమిటి సభ్యులు బానోత్ అరుణ్, కబ్బకుల అశోక్, బానోతు శివ, ధారావత్ తరుణ్, బానోతు గణేష్‌లు ఆదివారం ఆస్పత్రికి వెళ్ళి రక్తదానం చేసి పలువురు యువతకు స్పూర్తిగా నిలిచారు. రక్తదానం చేసిన యువకులను స్పూర్తిగా తీసుకోని మరి కొంత మంది యువకులు సైతం రక్తదానం చేసేందుకు ముందుకు రావడం జరిగిందని యువకులు తెలిపారు. రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులు బానోత్ అరుణ్ అనే యువకుడు బాధ్యతతో వ్యవహరించి యువకుల ద్వారా వరుసగా 746, 747, 748, 749, 750, 751 రక్తదానం చేయించడం పట్ల రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ కన్వీనర్ చింత కొండల్‌రావు, కో-కన్వీనర్ వంగూరి ప్రణయ్ కృష్ణలు అభినందనలు తెలిపారు.

నేడు చర్లపాలెం ప్రభుత్వ పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

- గ్రామపార్టీ అధ్యక్షులు ఎక్కటి నాగిరెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



చర్లపాలెం ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే సొంత గ్రామంలో కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ సీడీఎఫ్ సౌజన్యంతో ఏర్పాటైన మినరల్ వాటర్ ప్లాంట్‌ను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి ప్రారంభించనున్నట్లు గ్రామ పార్టీ అధ్యక్షులు ఎక్కటి నాగిరెడ్డి తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యేకు గ్రామాభివృద్ధికి పాటుపడుతున్న నాయకురాలికి స్వాగతం తెలిపి సకాలంలో కార్యకర్తలు అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

ఘనంగా శ్రీసీతారాముల కల్యాణమహోత్సవం

నవతెలంగాణ-గూడూరు

శ్రీరామ నవమిని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించారు ఆయా గ్రామాలలో జరిగిన కళ్యాణ మహోత్సవ వేడుకల్లో సాంప్రదాయాల ప్రకారం స్వామివార్లకు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. గూడూరు మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో ఘనంగా కనుల పండుగగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈకళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈకార్యక్రమంలో అన్ని గ్రామాలలోని గ్రామ పెద్దలు, ముఖ్యులు, నాయకులు పాల్గొన్నారు.



కార్మిక ఉద్యమ నేత బీటీ రణదివే స్పూర్తితో ఉద్యమిస్తాం..

- వర్ధంతిలో ప్రవేట్ అండ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి

నవతెలంగాణ-మహబూబాబాద్



కార్మిక ఉద్యమ నేత బీటీ రణదివే స్పూర్తితో ఉద్యమిస్తామని ప్రైవేట్ అండ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి అన్నారు. ఆదివారం ప్రైవేట్ అండ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సీఐటీయూ ఆధ్వర్యంలో బీటీ రణదివే 35వ వర్ధంతి కార్యక్రమం ఎన్ఎన్ నగర్ సెంటర్‌లో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ప్రవేట్ అండ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి పాల్గొని మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కార్మికుల హక్కుల సాధన కోసం కార్మిక హక్కుల కోసం కార్మికులను ఒక్కతాటిపై తీసుకువచ్చిన మహానేత అన్నారు. సీఐటీయూ కార్మిక సంఘం ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించిన నాయడన్నారు. జాతీయ సంఘం సీఐటీయూ అధ్యక్షుడిగా పనిచేసి సమాజంలో దోపిడి వ్యవస్థలకు వివక్షతకు వ్యతిరేకంగా బొంబాయి టెక్స్‌టైల్స్ కార్మికుల సమ్మె, ఇండియన్ తిరుగుబాటు సమ్మె రైల్వే, కార్మికుల పోరాటం తెలంగాణ సాయుధ పోరాటానికి కార్మిక సంఘ నాయకునిగా మద్దతు ముఖ్య పాత్ర పోషించి పెట్టుబడిదారి వ్యవస్థ, దోపిడి వ్యవస్థ నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేయాలని, పెట్టుబడిదారి సమాజానికి వ్యతిరేకంగా కార్మికులతో కార్మిక సంఘాలు ఏర్పాటు చేసిన ఘనుడన్నారు. బీటీ రణదివే స్పూర్తితో కార్మిక పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పంజాల ఉపేంద్ర. జంగ కళావతి. వీరనేని సుధాకర్. షేర్ల శ్రీనివాస్. బోనగిరి దేవేందర్, జంగం సైదులు, బుల్లెద్దు మధు, బి.రాజు, పి.భిక్షపతి ఎస్‌కే.రెహానా, ఎస్‌కే.రహీం, ఎస్‌కే.మైబు, ఎస్‌కే.ఖాజా, సీహెచ్.రవి అంజయ్య, శ్రీను, నిజ్జు, పీఎస్ఎం కళాకారుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

దివ్యమైన రామాలయం నిర్మించుకుందాం..

- అందరి సహకారంతో ముందుకు సాగుదాం
- మన ఊరు మన గుడి చైర్మన్ డాక్టర్ వేణుమాధవ్..

నవతెలంగాణ-నెల్లికుదురు



దాతలు, గ్రామస్తుల సహకారంతో దివ్యమైన రామాలయం నిర్మించుకుందామని మన ఊరు మన గుడి ట్రస్ట్ చైర్మన్ నాళ్ళ వేణుమాధవ్ అన్నారు. రామాలయం నిర్మాణం కోసం మండలంలోని మేచరాజుపల్లిలో ఆదివారం శ్రీరామ నవమి శుభ ముహూర్తం రోజు ఆదివారం గ్రామస్తులు మన ఊరు మన గుడి ట్రస్ట్‌ను11 మందితో ఏర్పాటు చేసుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్‌గా మేచరాజుపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజ సేవకులు, సదాశయ ఫౌండేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, ఎంజీఎం రిటైర్డ్ ల్యాబ్ టెక్నీషియన్ డాక్టర్ నాళ్ళ వేణుమాధవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రామాలయ నిర్మాణం కోసం గ్రామానికి చెందిన పొన్నమినేని హనుమంతరావు, సంపత్‌రావు కుటుంబాలు 0.10 గుంటల భూమి, పొన్నమనేని మోహనరావు 0.5 గుంటలు, ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు0.6 గుంటలు మొత్తం 21 గుంటల భూమి మన ఊరు మన గుడి ట్రస్ట్ కు వితరణ చేశారు. ఈసందర్భంగా చైర్మన్ దంపతులు డాక్టర్ వేణుమాధవ్, డీఆర్‌డీఏ డీపీఎం నళిని మాట్లాడుతూ గ్రామస్తుల ఆకాంక్ష మేరకు అందరి సహకారంతో అనుకున్న సమయం కన్నా అన్ని హంగులతో భవ్యమైన రామాలయ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో ట్రస్ట్ చైర్మన్ గా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆదివాసీలపై జరుగుతున్న హత్యకాండను నిలిపివేయాలి



- అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-తొర్రూర్

ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండను తక్షణమే నిలిపివేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఈనెల 20న జిల్లా కేంద్రంలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వం దాడులు హత్యాకాండ చేయడంతో రక్తం ఏరులై పారుతుందన్నారు. అడవుల్లో ఉన్న సహజ అటవీ, ఖనిజ సంపదను బీజేపీ ప్రభుత్వం బడా కార్పొరేట్లకు దోచిపెట్టడం కోసం ప్రతిఘటిస్తున్న ఆదివాసిలను హతమారుస్తున్నారని ఆరోపించారు. అనంతరం సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ ఆలకుంట్ల సాయిలు మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ ఆదివాసులదేనని అడవులపై పూర్తి హక్కుల ఆదివాసిలకు దక్కాలని, అడవుల సహజ సంపదను బడా కార్పొరేట్లకు దోచిపెట్టడానికి వెనక్కి తీసుకోవాలని, ఆదివాసీలపై జరుపుతున్న హత్యాకాండ, దమన కాండపై సిట్టింగ్ సుప్రీంకోర్టు జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు లింగాల లింగాచారి, జాటోతు భిక్షపతి,శ్రీకాంత్, ఎ.యాకూబ్, ఎస్.రాములు, నరసయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.